ANN తెలుగు

Follow: @mahaadaily

23-12-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్

సంపుటి- 22 సంచిక- 364 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## సంక్రాంతి తర్వాత మండలాధ్యక్షుల నియామకం

**డీసీసీ చీఫ్ లతో మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్**

**హైదరాబాద్, మహా :** డీసీసీ నూతన కార్యవర్గాల జాబితాను జనవరి ఒకటో తేదీ లోగా తమకు అందజేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులను టీపీసీసీ ఆదేశించింది. ఈ మేరకు సోమవారం నూతన డీసీసీ చీఫ్ లతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. డీసీసీ కార్యవర్గాల కూర్పుపైన అనుసరించాల్సిన విధివిధానాలను వారికి సూచించారు. డీసీసీ కమిటీల కూర్పులో ప్రధానంగా ఇప్పుడున్న కమిటీ సభ్యులకంటే గతంలో పదవులు రాని నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కనీసం 5 నుంచి 6 సంవత్సరాలు పార్టీ కోసం పనిచేసిన వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నూతన కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 60శాతం, మహిళలకు 30శాతం చోటు కల్పించాలని తెలిపారు. కార్యవర్గంలో ప్రతి మండలం నుంచి ఒక కార్యదర్శిని, ఒక బ్లాక్ నుంచి ఒక ఉపాధ్యక్షుడిని, ఇద్దరు కార్యదర్శులకు చోటు కల్పించాలన్నారు. ఈ కార్యవర్గ కూర్పులో జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్ ఛార్జిలు, ముఖ్య నేతల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి డీసీసీ చీఫ్‌లు తీసుకోవాలని ఆదేశించారు. తమకు అందిన జాబితాలను పరిశీలించిన అనంతరం నూతన జిల్లా కార్యవర్గాలకు ఆమోదముద్ర వేస్తామని టీపీసీసీ తెలిపింది. దీనితో పాటు సంక్రాంతి తర్వాత పార్టీ నూతన మండలాధ్యక్షుల నియామకం కూడా చేపట్టనున్నట్లుగా కాంగ్రెస్ ముఖ్య నేతలు తెలిపారు.

**టాప్ న్యూస్**



### కుంభకర్ణుడు మాదిరి

- కేసీఆర్ రెండేళ్ల తర్వాత నిద్ర లేచాడు
- బీజేపీ ఎంపీ డీకే అరుణ ఫైర్
- కేసీఆర్ కు మతిమరుపు వచ్చింది

02



### కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు

- హరీష్ ను మించిన గోబెల్ లేరు
- మంత్రి సీతక్క

02



### 2029లో అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తాం

- ఖచ్చితంగా మా పార్టీ పోటీలో ఉంటుంది
- స్పష్టం చేసిన కల్వకుంట్ల కవిత

02

# కొత్త రూపు



## 25 మందికి నామినేటెడ్ పదవులు

### చైర్మన్‌ల నియామకంపై సీఎం రేవంత్ కసరత్తు

### మంత్రులతో సీఎం కీలక భేటీలు

### స్థానిక, సహకార పదవులపై చర్చలు

### నూతన సంవత్సర కానుక

**హైదరాబాద్, మహా:** కొత్త ఏడాది పాలనలో మరింత స్పీడు పెంచాలని సీఎం రేవంత్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66 శాతం పంచాయతీలు గెలుచుకోగా మంత్రులతో సోమవారం సాయంత్రం సమీక్ష జరిపారు. ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవులను ఈ నెలాఖరుకల్లా భర్తీ చేసే అవకాశాలున్నాయి. ఒకేసారి 25మందికి నామినేటెడ్ పదవులు దక్కవచ్చన్న చర్చ జరుగుతోంది. ఈనెల 27న సీఎం ఢిల్లీ వెళ్ళనుండగా, 28 లేదా 29న జాబితా రావొచ్చని తెలుస్తోంది. ఈసారి బలమైన నేతలకు, జిల్లాల్లో పార్టీకి ఉపయోగపడే నేతలకు భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుని నియమించే అవకాశాలున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా నామినేటెడ్ అంశాలపై కసరత్తు పూర్తిచేసినట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో దెబ్బతిన్న బిఆర్ఎస్ గ్రామీణ ప్రాంతాల్లో పట్టుపోతున్నదని గ్రహించి కేసీఆర్ బయటకు వచ్చారని, కేసీఆర్ అబద్ధపు ప్రచారాన్ని ఎప్పటికపుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మరోవైపు నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత భరోసా కలిగించేలా పాలనపై పట్టు కొనసాగించాలని సీఎం భావిస్తున్నారు.

మిగతా 2లో

02

### మంత్రులను అభినందించిన సీఎం

- పంచాయతీ ఫలితాలపై సంతృప్తి.. జడ్పీలు స్వీప్ చేయాలి
- కేసీఆర్ అసత్యప్రచారాలు తిప్పికొట్టాలి
- డిసెంబర్ 29 నుండి అసెంబ్లీ సమావేశాలు
- మంత్రులతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

# మాటల మంటలు

## కేసీఆర్, హరీష్‌లపై ఉత్తమ్ ఫైర్

- కోమటిరెడ్డి పై కోపంతో బ్రహ్మణవెల్లి ప్రాజెక్టుపై కుట్ర చేశారు
- కండ పోయి మీకు తోలే మిగిలింది జూపల్లి సైటెర్లు
- మీ తోలు రోజూ కవిత తీస్తూనే ఉంది మంత్రి వాకిటి శ్రీహరి
- ప్రతీ ఎలక్షన్ లో ప్రజలు మీ తోలుతీస్తూనే ఉన్నారు పొన్నం ప్రభాకర్
- కేసీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పండి హరీష్ రావు

**హైదరాబాద్ -మహా:** రెండేళ్ళ తర్వాత బయటికొచ్చిన కేసీఆర్ ఇటు రాష్ట్రప్రభుత్వంపై, అటు బిజెపిపై విమర్శలు చేసి వెళ్ళగా తెలంగాణ పాలిటిక్స్ లో మంటలు పుట్టాయి. కేసీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ , బిజెపి పార్టీలు ధ్వజమెత్తుతున్నాయి. పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ ను కేంద్రం తిప్పి పంపిందంటూ కేసీఆర్ ఆరోపించగా, కేసీఆర్ కుంభకర్ణ నిద్రపోయి రెండేళ్ళతర్వాత ఇపుడే వచ్చారని, తెలంగాణ జలద్రోహి కేసీఆరే అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.




02

## కాంగ్రెస్ అభివృద్ధి కేసీఆర్‌కు కనబడటం లేదా?

**మీరు ఎన్నికుట్రలు చేసినా.. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా నెంబర్ వన్ గా నిలుపుతాం: రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఫైర్**

**హైదరాబాద్, మహా :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెండేళ్లపాటు చేసిన అభివృద్ధి కేసీఆర్ కు కనబడకపోవడం విడ్డూరంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. హైదరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించిన శ్రీధర్ బాబు.. రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా కేసీఆర్ నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని అన్నారు. మీది 'హైప్' క్రియేట్ చేసే వర్కింగ్ కల్చర్... మాది 'హోప్' క్రియేట్ చేసే వర్కింగ్ కల్చర్ అని మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాలు, మరోవైపు ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. జరుగుతున్న అభివృద్ధిని కేసీఆర్ ఎందుకు చూడలేకపోతున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో కూడా అనేక ఒప్పందాలు జరిగాయని గుర్తు చేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులు రావడం అనేది ఎప్పటికీ కొనసాగే నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కంపెనీలు తమకు అనుకూలమైన వాతావరణం ఉన్న రాష్ట్రాల్లోనే పెట్టుబడులు పెడతాయని, అందుకే పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం అనుకూల విధానాలతో ముందుకెళ్తోందని



మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు రావడానికి అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆసక్తి చూపుతున్నాయని, ఒక్క ఏడాదిలోనే 75 గ్లోబల్ కేపబులిటీ సెంటర్లను తీసుకొచ్చామని తెలిపారు. అత్యధిక జీసీసీలు వచ్చిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు.

మిగతా 2లో

## సంక్షేమ శాఖలకు బకాయిల విముక్తి

**రూ. 365.75 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ శాఖలలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ ఒకేసారి విడుదల చేస్తూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాం నుంచి పేరుకుపోయిన బిల్లుల బకాయిలను తక్షణమే క్లియర్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాభవన్‌లో ఆర్థిక, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు నిర్ణయం వెలువడింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మేలు చేకూరేలా ప్రజా ప్రభుత్వం ఈ అడుగు వేసిందని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ విద్యార్థుల చదువుల విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కేవలం విద్య ద్వారానే



సమాజంలో సమూల మార్పులు వస్తాయని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు సోమవారం సాయంత్రం మొత్తం 365.75 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మిగతా 2లో

## తులం రూ.1.38 లక్షలకు చేరిన బంగారం ధర

**ఆర్థిక అనిశ్చితి ప్రభావంతో పెరుగుతున్న ధరలు**

వివరాలు 2లో

## అసెంబ్లీకి రండి..

### తెలంగాణ ద్రోహి ఎవరో తేల్చుకుందాం

**హరీశ్‌రావుకు ఎంపీ చామల కిరణ్ సవాల్**

**హైదరాబాద్, మహా :** మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నీళ్లునిజాలపై అసెంబ్లీలో చర్చిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిని ఆహ్వానించారని, ఎవరు తెలంగాణ ద్రోహి అనేది అసెంబ్లీ సాక్షిగా నిరూపిస్తామన్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి వస్తారో లేదో చెప్పకుండా వాళ్ల మామ చెప్పనదాన్నే మళ్లీ మళ్లీ చెప్పారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో యూరియా ఇంటికి తెచ్చి ఇచ్చామని మాట్లాడుతున్నారు.. మీ పదేళ్ల పనితనం ప్రజలు మరిచిపోయారని అనుకుంటున్నారా? అని నిలదీశారు. యూరియా కోసం రైతులు ఎన్ని అవస్థలు పడ్డారో, మీ



పనితనమేందో.. పత్రికల్లో వచ్చిన వార్తలే నిదర్శనం అని గుర్తుకుచేశారు. గట్టిగా మాట్లాడినంత మాత్రాన అబద్ధాలు నిజం కావు అని మండిపడ్డారు. ఇప్పటికైనా మా ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి అని సూచించారు. ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి వస్తే ఎవరు ద్రోహి అనేది తేటతెల్లం అవుతుందని అన్నారు.

## సిద్ధించిన శ్రీధర్ బాబు సంకల్పం

వివరాలు 4లో

# సంక్షేమ శాఖలకు బకాయిల విముక్తి

(మొదటిపేజీ తరువాయి)

ఈ నిధులలో బీసీ సంక్షేమ శాఖకు 21.62 కోట్లు, ఎస్సీ సంక్షేమ శాఖకు 191.63 కోట్లు, మరియు గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి 152.59 కోట్ల రూపాయలను కేటాయించారు. ఈ నిధుల విడుదల ద్వారా సంక్షేమ హాస్టళ్లు , ఇతర విద్యా సంబంధిత బకాయిల చెల్లింపులు జరగనున్నాయి, తద్వారా వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. గత కొంతకాలంగా నిధుల కోసం ఎదురుచూస్తున్న సంక్షేమ శాఖలకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది.

# కుంభకర్ణుడు మాదిరి

**హైదరాబాద్, మహా :** కుంభకర్ణుడు నిద్ర లేచినట్లుగా కేసీఆర్ రెండేళ్ల తర్వాత నిద్ర లేచాడని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ రియాక్ట్ అయ్యారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... తన అధికారం కోల్పోయాక రెండేళ్లకు కేసీఆర్ బయటకు వచ్చాడని, తెలంగాణలో ఏం జరిగిందో తెలియకుండా మరిచిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. గడిచిన పదేళ్లు బీజేపీ మీదనే ఏడ్చి, ఇప్పుడు కూడా బీజేపీ మీదనే ఏడుస్తున్నారని మండిపడ్డారు. పాలమూరుకి ఏదో ఇప్పుడే అన్యాయం జరుగుతున్నట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారని అన్నారు. కేసీఆర్‌కు మతిమరుపు వచ్చిందన్న అనుమానం కలుగుతుందని అన్నారు. పదేళ్ల పాటు తెలంగాణని పాలించింది ఆయనే అన్న సంగతి కూడా మర్చిపోయాడా? అని బీజేపీ ఎంపీ డీకే అరుణ అనుమానం వ్యక్తం చేశారు.

# కేటీఆర్‌తో ఫుట్‌బాల్ ఎలా ఆడాలో సీఎం రేవంత్‌కు తెలుసు

**హరీష్ ను మించిన గోబెల్ లేరు : మంత్రి సీతక్క**

**హైదరాబాద్, మహా :** ప్రజలు ఎప్పుడో బీఆర్ఎస్‌ను ఫుట్ బాల్ ఆడుకున్నారని మంత్రి సీతక్క అన్నారు. రేవంత్ రెడ్డి ప్రపంచ ఆటగాడితోనే ఫుట్ బాల్ ఆడినట్లు తెలిపారు. కేటీఆర్‌తో ఫుట్ బాల్ ఎట్లా ఆడాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. అధికారం పోయిందని అక్కసుతో హరీష్‌రావు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు మించి తప్పుడు కూతలు, తప్పుడు మాటలు, గోబెల్స్ ప్రచారం ఎవరు చేయరని విమర్శించారు. అధికారం పోయాక ఎవరో వాళ్ళ ఇంట్లో పడి గుంజుకున్నట్టుగా ఫీలై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీఆర్ఎస్‌కు 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని.. సరిగా పని చేయకపోతే ప్రజలు అధికారం నుంచి దింపేశారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. కాంగ్రెస్ మంచిగా పని చేయనప్పుడు కాంగ్రెస్‌ను కూడా దించుతారని అన్నారు. కవితకు జవాబు చెప్పలేక కాంగ్రెస్ పార్టీ మీద పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తులం రూ.1.38 లక్షలకు చేరిన బంగారం ధర

**ఆర్థిక అనిశ్చితి ప్రభావంతో పెరుగుతున్న ధరలు**

**మహా:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం బంగారం ధరలు జీవనకాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,685 పెరిగి రూ.1,38,200కు చేరుకుంది. వెండి ధర కూడా భారీగా పెరిగింది. కిలో వెండి ధర రూ.2,14,500కు చేరుకుంది. ప్రపంచ మార్కెట్‌లలో బలమైన ర్యాలీ, పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలపడటంతో బంగారం ధరలు పెరిగాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న అనిశ్చితి ప్రభావం బంగారం, వెండి ధరలపై పడిందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లోను బంగారం, వెండి ధరలు పెరిగాయి. ఔన్స్ బంగారం ధర 80 డాలర్లకు పైగా పెరిగి 4,420 డాలర్లకు చేరుకుంది. అమెరికాలో వడ్డీ రేటు తగ్గింపు అంచనాలు బలపడటం, ఆర్థిక ఆందోళనలు పెరుగుతుండటంతో సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు పైపైకి చేరుకుంటున్నాయి. 2025 సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధర దాదాపు 67 శాతం పెరిగింది. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో పసిడి ధరలు ఈ సంవత్సరం పెరిగాయి.

# మాటల మంటలు

(హైదరాబాద్ -మహా)

రెండేళ్ళ తర్వాత బయటికొచ్చిన కేసీఆర్ ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై, అటు బిజెపిపై విమర్శలు చేసి వెళ్ళగా తెలంగాణ పాలిటిక్స్ లో మంటలు పుట్టాయి. కేసీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ , బిజెపి పార్టీలు ధ్వజమెత్తుతున్నాయి. పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ ను కేంద్రం తిప్పి పంపిందంటూ కేసీఆర్ ఆరోపించగా, కేసీఆర్ కుంభకర్ణ నిద్రపోయి రెండేళ్ళతర్వాత ఇపుడే వచ్చారని, తెలంగాణ జలద్రోహి కేసీఆరే అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**పదేళ్ళలో పాలమూరు ఎందుకు పూర్తి చేయలేదు?**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఆ పార్టీ మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సిగ్గులేకుండా కేసీఆర్, హరీశ్ రావు వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆంధ్ర వాళ్లకు అమ్ముడు పోయిందే బీఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు. సోమవారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేసీఆర్ డిజైన్ చేసి, నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మేడిగడ్డ గురించి మాట్లాడటం ఆపి సిగ్గుతో తలదించుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల తలలను తాకట్టు పెట్టి కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తున్న ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించినవేనన్నారు. కాళేశ్వరం నుంచి ఐదేళ్లలో 70 టీఎంసీ మాత్రమే నీళ్లను ఉపయోగించారన్నారు. కేసీఆర్, హరీష్‌రావు బరితేగించి మాట్లాడుతున్నారని హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారని ఉత్తమ్ ఫైర్ అయ్యారు. హరీశ్ రావు గోబెల్స్ అని పెట్టుకోవాలన్నారు. కృష్ణా జల్లాల విషయంలో 2014 నుంచి 2020 వరకు అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ సంతకాలు పెట్టారు. కాంట్రాక్టర్ల కోసం కమిషన్లకు కక్కుర్తి పడి అపెక్స్‌లో తక్కువ వాటాకు ఒప్పుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి ఏడాదికి వేల 20వేల కోట్లు కడుతున్నామని కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. కేసీఆర్, హరీశ్ రావు ద్రోహం, కుట్రతో ఏపీకి నీళ్లు అప్పగించారని ఆరోపించారు.

కేసీఆర్, హరీశ్‌రావు తీస్మార్ ఖాన్‌లు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌లో ఏపీతో కుమ్మక్కై రోజుకు 3టీఎంసీ అప్పగించారని అబద్ధాలు మాట్లాడటానికి హరీశ్‌రావుకు నోరు ఎలా వస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులు ఆపించామన్నారు. నేను అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పాలి? పాలమూరు ఎందుకు పూర్తి చేయలేదు?నల్గొండ జిల్లాకు అన్యాయం చేసేందుకు కేసీఆర్ డిండికి అనుమతి ఇవ్వలేదని కోమటిరెడ్డి పై కోపంతో బ్రహ్మణవెల్లి ప్రాజెక్టుపై కుట్ర చేశారన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ కండ కరిగి.. తోలే మిగిలింది - మంత్రి జూపల్లి కృష్ణారావు**

రెండేళ్ల తర్వాత బయటకు వచ్చిన కేసీఆర్ వచ్చీ రాగానే తోలు తీస్తానని చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలిందని మంత్రి జూపల్లి కృష్ణారావు సెటైర్ వేశారు. గాంధీ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి మీడియాతో మాట్లాడిన జూపల్లి.. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. వందలాది మంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో బాధ్యతారాహిత్యమైన పరిపాలన చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన మీదే దద్దమ్మ ప్రభుత్వం అని కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థత ప్రభుత్వం కాబట్టే ఇన్ని అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు రిఫరెండం అని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పని చేశాయి. ఈ రెండు పార్టీలు కలిసి పని చేసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా రాలేదు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఆరోపణలు తప్పు అని ప్రజలు తీర్పు ఇచ్చారు. దీంతో పార్టీని కాపాడుకోవడం కోసమే బయటకు వచ్చారు తప్ప పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయం ఏమి కాదని ఎద్దేవా చేశారు.

**మీ తోలు రోజూ కవిత తీస్తూనే ఉంది - మంత్రి వాకిటి శ్రీహరి**

బీఆర్ఎస్ తోలు రోజూ కవిత తీస్తూనే ఉందని, ముందు ఆమె ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కేసీఆర్ ప్రెస్ మీట్ అంటే ఏపీకి నిధులిస్తున్న కేంద్రం తెలంగాణకి ఎందుకివ్వడం లేదని ప్రశ్నిస్తారు అనుకున్నా కానీ వచ్చి తోలు గురించి మాట్లాడుతున్నాడన్నారు. కేసీఆర్ కి మీడియా పవర్ ఇపుడు తెలిసి వచ్చినట్టుంది.. వంద మీటర్ల లోతులో మీడియాను పాతరేస్తానన్న కేసీఆర్ మీడియాను రిక్వెస్ట్ చేస్తున్నాడని, పాలమూరుపై కేసీఆర్ కపట ప్రేమ చూపిస్తున్నాడని ధ్వజమెత్తారు.

**ప్రజలే తోలు తీస్తారు - మంత్రి పొన్నం ప్రభాకర్**

ప్రజాస్వామ్యంలో నచ్చనివారిని ఓడించి ప్రజలే తోలుతీస్తారని, ఆహక్కు ప్రజలకే ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్ సభ ఎన్నికల్లో, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బీఆర్ఎస్ తోలుతీశారన్నారు. మా తోలు తీసే అంశాలు ఏమి ఉన్న .. సభ లో చర్చించండి. కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు ముందు రావాలి, అసెంబ్లీ అంటే కేసీఆర్ ఎందుకు భయపడుతున్నారు అని ప్రశ్నించారు.

**కేసీఆర్ ప్రశ్నిస్తే సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ ఫైర్**

కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పని కొస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు.

# కొత్త రూపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వంపై విమర్శలు చేసే వారికి ఎక్కడికక్కడ కౌంటర్ ఇచ్చేలా.. రానున్న రోజుల్లో సీఎం మార్క్ టీంకు బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నుండి గ్లోబల్ సమ్మిట్, ఫుట్ బాల్ మ్యాచ్, పంచాయతీ ఫలితాలతో ముఖ్యమంత్రి రేవంత్ గ్రాఫ్ బాగా పెరగ్గా, ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రజల విశ్వాసాన్ని పెంపొందించుకుంటూ వచ్చే ఎన్నికల్లో వంద స్థానాలు సాధించేలా సీఎం రేవంత్ ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే క్షేత్రస్థాయిలో ఉత్సాహాన్ని కొనసాగించేలా నియామకాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రభుత్వపరంగా బదిలీలు చేపట్టే అవకాశాలున్నాయి. ఐఎఎస్ , ఐపిఎస్ ల బదిలీలు జరిగే అవకాశాలున్నాయి. ఇంకా ప్రభుత్వానికి మూడేళ్ళ సమయముందని, సమర్థవంతమైన పరిపాలన అందించి, మరోసారి తిరిగి అధికారం చేపట్టే దిశగా సీఎం రేవంత్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో నూతన సంవత్సరం నుండి కొత్త నిర్ణయాలు, కొత్త మార్పులు ఉండబోతున్నాయి. ఉచిత కరెంట్, రైతు భరోసా, వడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇండ్ల వంటి అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వం పట్ల సానుకూల ధోరణితో ఉన్నారని చెబుతున్నారు.

# మంత్రులను అభినందించిన సీఎం

- **పంచాయతీ ఫలితాలపై సంతృప్తి.. జడ్పీలు స్వీప్ చేయాలి**
- **కేసీఆర్ అసత్యప్రచారాలు తిప్పికొట్టాలి**
- **డిసెంబర్ 29 నుండి అసెంబ్లీ సమావేశాలు**
- **మంత్రులతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మహా :** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులను అభినందించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సాహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిద్దామని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## 29 నుండి అసెంబ్లీ?

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 29 లేదా జనవరి 2 నుంచి ప్రారంభం కానున్నాయి. కాగా ఈ సమావేశాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, పీఏసీఎస్ ఎన్నికలు, మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్టు సమాచారం. గత సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆగస్టు 2025లో పంచాయతీ రాజ్ చట్టాల సవరణలకు శాసనసభ ఆమోదం కూడా తెలిపింది. అయితే రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించడాన్ని రాజ్యాంగ విరుద్ధమంటూ అక్టోబర్‌లో హైకోర్టు స్టే విధించింది. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని తొలగించాలని ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభలో తీర్మానాలు, పార్లమెంటులో ప్రైవేట్ బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు వంటి చర్యలకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. జనవరి 29 నుండి మూడురోజుల పాటు సభ నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది. జనవరి 2 నుంచి నియోజకవర్గాల్లో ఉండాలని, ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా ఆనందాన్ని పంచుకోవడానికి కలుస్తుంటారని నేతలు సీఎంకు రిక్వెస్ట్ చేసినట్లు తెలిసింది.

# కాంగ్రెస్ అభివృద్ధి కేసీఆర్‌కు కనబడటం లేదా?

**మీరు ఎన్నికుట్రలు చేసినా.. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా నెంబర్ వన్ గా నిలుపుతాం: రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఫైర్**

(మొదటిపేజీ తరువాయి)

గత ఏడాది రూ.3.40 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్లు వెల్లడిస్తూ, కొత్త పెట్టుబడుల వల్ల 1.40 లక్షల మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు కలగనున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసిందని, ప్రపంచ అవసరాల్లో మూడొంతుల వ్యాక్సిన్లు హైదరాబాద్ నుంచే ఎగుమతి అవుతున్నాయని చెప్పారు.

**తెలంగాణను నెంబర్ వన్ గా నిలుపుతాం**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో మేం చేసుకున్న రూ.5.75 లక్షల కోట్ల ఎంవోయూలు అబద్ధమైతే .... జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, వ్యాపార దిగ్గజాలు కూడా గ్లోబల్ సమ్మిట్ కు రావడం అబద్ధమా..? మీ హయాంలోనూ అనేక ఎంవోయూలు జరిగాయి. కానీ... అన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టాయా..? ఒక్కో ఎంవోయూ గ్రౌండింగ్ అయ్యేందుకు చాలా సమయం పడుతుంది. అది తెలిసి కూడా రెండేళ్లలో రూ.3.4 లక్షల పెట్టుబడులు తీసుకొచ్చిన మాపై విమర్శలు చేయడం సరికాదు. ప్రతి ఎంవోయూను గ్రౌండింగ్ చేసే మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'కి శ్రీకారం చుట్టాం. కానీ... మీరు మాత్రం 'రియల్ ఎస్టేట్' కోసమే అంటూ తప్పుడు ప్రచారం చేయడం తగదు. 'వరంగల్ టెక్స్ టైల్ పార్క్' మీద పేటెంట్ మీదా...? మరి మీ హయాంలో ఎందుకు పూర్తి చేయలేదు...? ఒక ప్రణాళికా ప్రకారం మేం అసంపూర్తిగా మిగిలిపోయిన పార్క్ ను పూర్తి చేశాం. అక్కడికి దిగ్గజ కంపెనీలను తీసుకొచ్చాం. దేశంలో ఇదే మొట్టమొదటి ఫంక్షనల్ పీఎం మిత్ర పార్క్. కేంద్రం నుంచి మా హయాంలోనే రూ.30 కోట్లు ఈ పార్కు అభివృద్ధికి తీసుకొచ్చాం. మీరు తొమ్మిదేళ్లలో ఐటీ ఎగుమతులను రూ.54వేల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు తీసుకెళ్లారు. మేం కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే రూ.2.43 లక్షల కోట్ల నుంచి రూ.3.23 లక్షల కోట్లకు తీసుకెళ్లాం అని శ్రీధర్ బాబు అన్నారు. మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, అబద్ధాలు ప్రచారం చేసినా తెలంగాణను ప్రపంచ పటంలో నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామన్నారు.

# అమరావతిలో ఆవకాయ ఫెస్టివల్

**అమరావతి, మహా :** అమరావతి బ్రాండ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బలంగా నిలబెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా పర్యాటక శాఖ 'ఆవకాయ' పేరుతో సరికొత్త ఉత్సవానికి శ్రీకారం చుట్టింది. సినిమా, సంస్కృతి, సాహిత్యాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చే ఈ ఫెస్టివల్‌ను జనవరి 8 నుంచి 10 వరకు విజయవాడ కేంద్రంగా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం వివరాలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. "తెలుగు నేలపై పుట్టిన కథ, కవిత, సినిమా, సంగీతం, నాటకం వంటి అన్ని కళారూపాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నమే 'ఆవకాయ అని, ఏపీ పర్యాటక శాఖ, టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు.



# నవీన్ మిట్టల్, దాన కిశోర్‌లకు ఉన్నత హోదా

**ఇద్దరు అధికారులకు అత్యున్నత పదోన్నతులు**

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి అధికారుల పదోన్నతులకు సంబంధించి కీలక ఉత్తర్వులు వెలువడ్డాయి. 1996 కాలానికి చెందిన సీనియర్ పాలనాధికారులు నవీన్ మిట్టల్, ఎం. దాన కిశోర్‌లకు అత్యున్నత వేతన శ్రేణి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన విభాగం అధికారికంగా ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ నూతన పదోన్నతులు వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి లేదా వారు బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. పదోన్నతులతో పాటు ఆయా అధికారుల నియామకాలను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుతం ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నవీన్ మిట్టల్‌ను అదే విభాగంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అదే విధంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎం. దాన కిశోర్‌ను సైతం అదే శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగించనున్నారు. వీరిద్దరూ తమ ప్రస్తుత విభాగాల్లోనే ఉన్నత హోదాలో విధులు నిర్వహించనున్నారు. రాష్ట్ర గవర్నర్ ఆజ్ఞల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.

# 2029లో అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలుస్తాం

**ఖచ్చితంగా మా పార్టీ పోటీలో ఉంటుంది.. స్పష్టం చేసిన కల్వకుంట్ల కవిత**

**గద్వాల, మహా :** 2029లో అసెంబ్లీ ఎన్నికల బరిలో కచ్చితంగా ఉంటామని, ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలోనే ఉంటామని తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత అన్నారు. గద్వాల జిల్లాలో పర్యటిస్తున్న కవిత మీడియాతో మాట్లాడారు. ఎంపీగా ఉన్న సమయంలోనూ మన ఊరుమన ఎంపీ పేరుతో ప్రజల్లోనే ఉన్నానని, మా పార్టీ నాయకులే నన్ను కుట్ర చేసి ఓడించినా ప్రజల మధ్యలోనే ఉన్నానన్నారు. తన మనసు విరిగేలా చేశారని, మళ్లీ బీఆర్ఎస్ లోకి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. గద్వాల్ లో అక్షరాస్యత శాతం చాలా తక్కువ ఉండటం బాధాకరమని, 70 ఏళ్లుగా ఒకే కుటుంబాన్ని గెలిపిస్తే వాళ్లు చేసిన అభివృద్ధి ఏంది? అన్నారు. ఇసుక మాఫియా కారణంగా జిల్లాలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని, ముఖ్యమంత్రి పేరుతోనే ఇసుక దందా జరుగుతోందని, ఈ దందా ఆయనకు తెలియకుండా జరుగుతుంటే చర్యలు తీసుకోవాలన్నారు. నెట్టెంపాడు, ఆర్డీఎస్ ను పూర్తి స్థాయిలో వాడుకునేలా ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని.. ఆ ఎన్నికల్లో మేము పోటీలో ఉంటామన్నారు. గద్వాల్ లో జిల్లాలో ఎక్కడ చూసిన రోడ్లు బాగాలేవన్నారు. విద్యా శాఖ మంత్రిగా గద్వాల్ లో అక్షరాస్యత పెంచటంపై ముఖ్యమంత్రి శ్రద్ధ పెట్టాలని, గతంలో ఎన్నో హామీలిచ్చిన ప్రియాంక గాంధీ ఎన్నికల తర్వాత ఇటు వైపే రాలేదన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీకి కేంద్రం బ్రేక్

- వెంటిలేటర్ చికిత్సపై కొత్త గైడ్‌లైన్స్
- కేంద్ర ఆరోగ్య శాఖ సంచలన నిర్ణయం
- ప్రైవేట్ వైద్య సేవలపై కేంద్రం కొరడా

**ఢిల్లీ, మహా:** ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందే సామాన్య రోగులకు ఊరటనిచ్చేలా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో రోగులను వెంటిలేటర్ పై ఉంచినప్పుడు ఆసుపత్రులు వసూలు చేసే భారీ బిల్లులకు అడ్డుకట్ట వేస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రైవేట్ వైద్యం సామాన్యులకు భారంగా మారుతున్న తరుణంలో, రోగుల కుటుంబాలను ఆర్థిక దోపిడీ నుండి రక్షించడమే లక్ష్యంగా ఈ నియమావళిని రూపొందించారు. వెంటిలేటర్ వంటి ప్రాణాలను రక్షించే చికిత్సను నైతిక పద్ధతిలో అందించాలని, దానిని కేవలం డబ్బు వసూలు చేసే వ్యాపార సాధనంగా మార్చుకోకూడదని ప్రభుత్వం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కొత్త మార్గదర్శకాల ప్రకారం, ఏ రోగికైనా మెకానికల్ వెంటిలేషన్ ప్రారంభించే ముందు సదరు వైద్యులు రోగి యొక్క సంరక్షకుల నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం ఇకపై తప్పనిసరి. కేవలం అనుమతి తీసుకోవడమే కాకుండా, రోగిని వెంటిలేటర్‌పై ఉంచడానికి గల కారణాలు, దాని వల్ల కలిగే ప్రయోజనాలు మరియు అందులో ఉండే ముప్పులను కూడా కుటుంబ సభ్యులకు వివరించాల్సి ఉంటుంది. చికిత్స ప్రారంభించే ముందే దానికి అయ్యే మొత్తం అంచనా వ్యయాన్ని తెలియజేయడంతో పాటు, ప్రతిరోజూ ఐసీయూ మరియు వెంటిలేటర్ సంరక్షణకు అయ్యే ఛార్జీలను కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు వివరించాలని కేంద్రం ఆదేశించింది. వైద్య సేవల్లో పారదర్శకతను పెంచేందుకు ఆసుపత్రులు తమ వెబ్‌సైట్‌లతో పాటు బిల్లింగ్ కౌంటర్లు మరియు ఐసీయూ వార్డుల వెలుపల వెంటిలేటర్, ఇతర వైద్య పరికరాల ధరలను బహిరంగంగా ప్రదర్శించాలి. రోగికి నిజంగా వెంటిలేటర్ ఉపయోగించిన సమయానికి మాత్రమే బిల్లు వసూలు చేయాలని, అదనపు ఛార్జీలు లేదా దాచిన ఖర్చులను చేర్చకూడదని నిబంధనలలో పేర్కొన్నారు. ఒకవేళ బిల్లింగ్‌కు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు తలెత్తితే, ఆసుపత్రి యాజమాన్యం నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించే బాధ్యతను తీసుకోవాలి. ఈ నూతన నిబంధనల అమలు ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న 'ఓవర్ బిల్లింగ్' సమస్యకు పరిష్కారం లభించడమే కాకుండా, రోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మోదీ కొత్త అడ్డా సేవా తీర్థ్

**ఢిల్లీ, మహా:** దేశ రాజధాని నడిబొడ్డున పరిపాలనా కేంద్రం రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్వరలోనే సరికొత్త కార్యాలయం నుంచి విధులు నిర్వర్తించనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ కొత్త ఆఫీస్ కాంప్లెక్స్‌కు 'సేవా తీర్థ్' అని నామకరణం చేశారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రల్ విస్టా పునర్నిర్మాణ ప్రాజెక్టు పనులు న్యూఢిల్లీలో జోరుగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రస్తుతం రెండు ప్రధాన భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. దీనికి అత్యంత సమీపంలోనే ప్రధానమంత్రి నూతన నివాసాన్ని కూడా నిర్మిస్తుండటం విశేషం. ఈ మొత్తం ప్రాజెక్టును 2026 నాటికల్లా పూర్తి చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొత్తం సెంట్రల్ విస్టా ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ. 20 వేల కోట్లు అని ప్రభుత్వం గతంలోనే స్వయంగా ప్రకటించింది. అయితే, ప్రస్తుతం వాస్తవ వ్యయం ఎంత పెరిగిందనే వివరాలను మాత్రం వెల్లడించడానికి నిరాకరిస్తోంది. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) 2005 కింద ఈ ప్రాజెక్టు ఖర్చు వివరాలను కోరగా, ఆ సమాచారాన్ని ఇవ్వడానికి సంబంధిత వర్గాలు నిరాకరించాయి. పార్లమెంటులో కూడా ఈ ప్రాజెక్టు వ్యయం పెరుగుదలపై ప్రస్తావన వచ్చిన నేపథ్యంలో, ఈ సమాచారం బయటకు రాకపోవడం




ప్రాధాన్యత సంతరించుకుంది. పెరిగిన జీఎస్‌టీ రేట్లు, ఉక్కు ధరలు, అదనపు భద్రతా ఏర్పాట్లు వంటి అనేక కారణాల వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగిందని గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. ముఖ్యంగా కొత్త పార్లమెంట్ భవనం, ఉపరాష్ట్రపతి నివాస భవనాల నిర్మాణం అధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని తెలిపింది. కానీ, ప్రధానమంత్రి కొత్త నివాసం, ఆఫీసుల నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు, ప్రత్యేకతలు మాత్రం సామాన్య ప్రజలకు తెలియకుండా అత్యంత గోప్యంగా ఉంచడం గమనార్హం.

# స్టాక్ మార్కెట్లలో లాభాల పంట

**85,500 పైన స్థిరపడ్డ సెన్సెక్స్!**

- **దేశీయ మార్కెట్లలో కొనుగోళ్ల జాతర**
- **సానుకూల పవనాలతో మార్కెట్లకు కళ**

**ముంబై, మహా:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ట్రేడింగ్‌లో దుమ్మురేపాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలకు తోడు, దేశీయంగా కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు భారీ లాభాలను ఆర్జించాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన ట్రేడింగ్, రోజంతా అదే ఉత్సాహాన్ని కొనసాగించి చివరకు కీలక స్థాయిల వద్ద ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ ఏకంగా 638 పాయింట్లు ఎగబాకి 85,567 స్థాయి వద్ద ముగియడం విశేషం. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా అదే బాటలో పయనించి



206 పాయింట్ల లాభంతో 26,172 వద్ద స్థిరపడింది. సోమవారం ట్రేడింగ్‌లో దాదాపు అన్ని రంగాలు లాభాల్లోనే ముగియడం గమనార్హం. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లలో కనిపించిన కొనుగోళ్ల జోరు మార్కెట్లను పరుగులు పెట్టించింది. బ్లూచిప్ కంపెనీల షేర్లకు భారీగా డిమాండ్ ఏర్పడటంతో సూచీలు రికార్డు స్థాయిల దిశగా దూసుకెళ్లాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తిరిగి కొనుగోళ్ల వైపు మొగ్గు చూపడం, డాలరుతో రూపాయి విలువ నిలకడగా ఉండటం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న సానుకూల వాతావరణం కూడా మన సూచీలు స్థిరంగా రాణించేందుకు దోహదపడ్డాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ భారీ లాభాలను మూటగట్టుకోవడంతో మదుపర్ల సంపద కూడా గణనీయంగా పెరిగింది. రానున్న రోజుల్లో కూడా ఇదే జోరు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ తీసుకోబోయే నిర్ణయాలు, కార్పొరేట్ కంపెనీల త్రైమాసిక ఫలితాల వెల్లడి వంటి కీలక అంశాలు తదుపరి ట్రేడింగ్‌పై ప్రభావం చూపనున్నాయి.

## శత్రువు గుండెల్లో నిద్రపోయేలా
# 850 కామికాజే డ్రోన్లు!

- భారత సైన్యం అమ్ములపొదిలో మరో అస్త్రం
- 30 వేల డ్రోన్లతో భారత్ భారీ వ్యూహం
- ఆపరేషన్ సిందూర్ పాఠంతో భారత్ విశ్వరూపం
- స్వదేశీ టెక్నాలజీతో డ్రోన్ల దండయాత్ర!
- శత్రువు కళ్లుగప్పి మెరుపు దాడులు
- భారత రక్షణ రంగంలో సరికొత్త 'డ్రోన్' శకం!



**హైదరాబాద్, మహా:** భారత రక్షణ రంగం సరిహద్దుల్లో సరికొత్త పోరాట పటిమను చాటుకునేందుకు సిద్ధమైంది. అగ్రదేశాలకు దీటుగా యుద్ధతంత్రంలో మార్పులు చేస్తూ, శత్రువుల కళ్లుగప్పి వారి గుండెల్లో నిద్రపోయేలా అత్యంత శక్తివంతమైన 850 కామికాజే డ్రోన్లను కొనుగోలు చేసేందుకు భారత సైన్యం భారీ కసరత్తు చేస్తోంది. గతంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తు యుద్ధాల్లో డ్రోన్ల పాత్రే కీలకమని గుర్తించిన రక్షణ శాఖ ఈ మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ నెల చివర్లో జరగనున్న రక్షణ కొనుగోలు మండలి ఉన్నత స్థాయి సమావేశంలో ఈ భారీ డీల్‌కు గ్రీన్ సిగ్నల్ లభించనుంది. కేవలం ఆర్మీకే పరిమితం కాకుండా నావికాదళం, వాయుసేనతో పాటు ప్రత్యేక బలగాలకు కూడా ఈ అత్యాధునిక డ్రోన్లను అందజేయనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యంత గర్వించదగ్గ విషయం ఏమిటంటే, ఈ డ్రోన్లన్నీ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైనవి. దాదాపు 850 డ్రోన్లతో పాటు వాటిని ప్రయోగించే లాంచర్లను కూడా భారతీయ కంపెనీలే రూపొందిస్తున్నాయి. కేవలం ఇక్కడితోనే ఆగిపోకుండా, రాబోయే రోజుల్లో ప్రతి పోరాట విభాగంలో డ్రోన్లను అంతర్భాగం చేయాలని సైన్యం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం ఏకంగా 30,000 డ్రోన్లను సేకరించాలని ఒక బృహత్తర ప్రణాళికను రూపొందించారు. ఇది మన దేశ రక్షణ సామర్థ్యాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సైన్యంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల్లో భాగంగా ప్రతి ఇన్ఫాంట్రీ బెటాలియన్‌లోనూ ఇప్పుడు ఒక ప్రత్యేకమైన 'అశ్విని ప్లాటూన్' కొలువుదీరబోతోంది. ఈ ప్లాటూన్ ప్రధాన బాధ్యత పూర్తిగా డ్రోన్ల నిర్వహణ మరియు ప్రయోగమే. శత్రువుల స్థావరాలపై మెరుపు దాడులు చేయడం, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో నేరుగా పాల్గొనడం వంటి క్లిష్టమైన పనులను ఈ అశ్విని ప్లాటూన్ చక్కబెడుతుంది. గతంలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడానికి భారత్ ఈ డ్రోన్లను సమర్థవంతంగా వాడింది. ఆ సమయంలో కేవలం మొదటి రోజే 9 స్థావరాలలో 7 స్థావరాలను ఈ డ్రోన్లు నేలమట్టం చేసి తమ సత్తా చాటాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం ఉగ్రవాదులకు మద్దతుగా నిలిచిన ప్రతిసారీ మన డ్రోన్లు అజేయమైన ప్రదర్శనను కనబరిచాయి. శత్రువుల మౌలిక సదుపాయాలను, లాంచ్ ప్యాడ్‌లను ఒక క్షిపణి తరహాలో ఢీకొట్టి సర్వనాశనం చేయడంలో మన సైన్యం ఘనవిజయం సాధించింది. ఇప్పుడు భారీ ఎత్తున ఈ ఆత్మాహుతి (కామికాజే) డ్రోన్లను సమకూర్చుకోవడం ద్వారా శత్రువు ఊహకు కూడా అందకుండా దెబ్బతీసే అపారమైన శక్తి భారత్‌కు లభించనుంది. దీనివల్ల మన సైనికుల ప్రాణాలకు ముప్పు తగ్గడమే కాకుండా, శత్రువును అత్యంత ఖచ్చితత్వంతో తుదముట్టించడం సాధ్యమవుతుంది. దేశ రక్షణలో ఈ డ్రోన్లు సరికొత్త చరిత్రను లిఖించబోతున్నాయి.

## విపత్తులు సంభవించినప్పుడు ప్రజలను ఏ విధంగా కాపాడాలో
# ప్రత్యక్షంగా మాక్ డ్రిల్ లో ప్రదర్శణ

- భవిష్యత్ లో వరదలు,అగ్నిప్రమాదాలు సంభవిస్తే వారిని వారు సొంతంగా రక్షించుకునేలా ప్రజలకు అవగాహన
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**సూర్యాపేట జిల్లా మహా:** విపత్తులు సంభవించినప్పుడు ప్రమాదాల నుండి ప్రజలు ఎలా అప్రమత్తమవ్వాలో మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా అవగాహనా కల్పించటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్ అలాగే తెలంగాణ ఆదేశాల మేరకు సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డు లోని పెద్ద చెరువు వద్ద మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ లో భాగంగా లో పెద్ద చెరువులో అగ్నిమాపక సిబ్బంది, ఎస్డిఆర్ఎఫ్ వాలంటీర్లు, వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను ఏ విధంగా కాపాడాలో ప్రత్యక్షంగా మాక్ డ్రిల్ లో ప్రదర్శించారు. ఇద్దరు వ్యక్తులు చెరువులో మునిగిపోతుండగా వారిని పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి కాపాడారు. అలాగే గాయాలతో చెరువులో మునిగిపోతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి,ప్రథమ చికిత్స చేసి వెంటనే పక్కన ఉన్న హెల్త్ క్యాంప్ కి తరలించి చికిత్స అందించడం జరిగిదని అలాగే సీరియస్ గా స్పృహ లేకుండా ఉన్న ఇద్దరు వ్యక్తులను అగ్నిమాపక ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి వారికి సిపిఆర్ చేసి వెంటనే వైద్య శిబిరానికి చేర్చి కండిషన్ సీరియస్ గా ఉన్నందువలన మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని జనరల్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. బహుళ అంతస్తులో భారీ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి క్షతగాత్రులనుఏ విధంగా రక్షించాలో కూడా అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించి చూపించారు. వరదలు వచ్చి ఇండ్లు స్లాబ్ లెవల్ కి వచ్చినప్పుడు వారిని ఏ విధంగా కాపాడాలో భాగంగా షిరిడి సాయి నగర్ లో ఈ వర్షాకాలంలో ముంపు గురైన ప్రజలను నాలుగు బస్సుల ద్వారా 125 మందిని తాత్కాలికంగా ఏర్పాటుచేసిన సహాయక శిబిరాలకు తరలించి వారిని ఎలా రక్షించుకోవాలో ప్రదర్శించడం జరిగినది. తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వరదలు వచ్చినప్పుడు అన్ని శాఖలు సమన్వయము చేసుకుంటూ ప్రజల ను రక్షించడం జరిగిందని భవిష్యత్ లో కూడా వరదలు సంభవిస్తే వరదలు ఎక్కువైనప్పుడు ఎలా స్పందించాలి పడవలు, బోట్ల ద్వారా సహాయక శిబిరాలకు ఏ విధంగా చేర్చాలో ట్రైనింగ్ ద్వారా చూపించడం జరిగినదని, తద్వారా ముందస్తు ప్రణాళిక లో భాగంగా లోతట్టు ప్రాంతాలలో మునిగిన ఇండ్ల నుండి ప్రజలను సహాయక శిబిరాలకు పడవల నుండి యన్ డి ఎఫ్,ఎస్ డి ఎఫ్ బృందం వారు రక్షించేలా మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా చూపించటం జరిగిందని తెలిపారు. వరదలు వచ్చినపుడు రెవిన్యూ, ఫైర్, పోలీస్, ఇరిగేషన్, మెడికల్, మున్సిపాలిటీ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఎలక్ట్రిసిటీ అన్ని శాఖలు సమన్వయము చేసుకుంటూ నేడు మాక్ డ్రిల్ ద్వారా భవిష్యత్ లో ఏమైనా వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వారిని వారు సొంతంగా రక్షించుకునేలా ప్రజలకు అవగాహనా కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డీఎస్ఓ మోహన్ బాబు, డిప్యూటీ సీఈవో శిరీష, డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

## గోపరాజు పల్లి సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన సలిగంజి పృధ్వి



**వలిగొండ, మహా :** వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామ సర్పంచిగా సలిగంజి పృధ్వి పదవి బాధ్యతలు స్వీకరించారు సోమవారం సర్పంచ్ పృధ్వి చేత ప్రత్యేక అధికారి అంజయ్య ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం పదవి బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవనీత నూతన ఉప సర్పంచ్ వార్డు సభ్యులు నాయకులు గాజుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## చిన్నతనంలోనే ఉపసర్పంచిగా
# ఆలకుంట్ల శోభ రాజు

**వలిగొండ, మహా:** వలిగొండ మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో అతి చిన్న వయసులోనే ఉప సర్పంచ్ గా ఆలకుంట్ల శోభ రాజు సోమవారం ప్రత్యేక అధికారి రామ్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శోభరాజు మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.



కాంగ్రెస్ సర్పంచ్ లను సన్మానించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఎనిమిది మండలాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఉపసర్పంచ్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమలు సోమవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్, వంగపల్లి, మాసాయిపేట, గౌరయిపల్లి, రాజపేట మండలో చల్లురు ,మిగతా మండలాల్లో మరో 20 గ్రామల్లో గెలుపొందిన సర్పంచుల ఉపసర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి కండువా లడ్డు ప్రసాదాన్ని సర్పంచ్,ఉప సర్పంచ్ లకు ఎమ్మెల్యే అందించారు.

## పేదలకు చుట్టం ఉపాధి హామీ చట్టాన్ని
# నిర్వీర్యం చేయవద్దు

**మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై కేంద్రం పునర్ ఆలోచన చేయాలి**

**జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్**




**కరీంనగర్ మహా :** నాడు యూపీఏ ప్రభుత్వ హాయంలో ప్రధాని మన్మోహన్ సింగ్ చైర్ పర్సన్ సోనియా గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతిపిత గాంధీజీ ని స్ఫూర్తిగా తీసుకొని గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చేందుకు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చారని, ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తాజాగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం దారుణమని గాంధీజీ పేరును మళ్లీ పెట్టాలని డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్లో సిరాజ్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంపై కేంద్రం అవలంబిస్తున్న వైఖరిని నిరసించారు. పేద ప్రజలకు ఏడాదిలో వంద రోజులు పని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో పేదలకు చుట్టంగా చట్టం తయారు చేసిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేదలు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ఉపాధి హామీ చట్టాన్ని అప్పటి యూపీఏ చైర్పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ తీసుకొచ్చారని తెలిపారు. తద్వారా పేదలు గ్రామీణ మహిళలు ఆర్థిక ఉపాధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహద పడిందని తెలిపారు. 2006 ఫిబ్రవరి 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అనంతపూర్ జిల్లాలో అప్పటి యూపీఏ ప్రభుత్వ హాయంలో ప్రధాని మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.

### మీ డబ్బు - మీ హక్కు' ద్వారా
## క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందండి

**లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి**

**మంచిర్యాల, మహా :** బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్టాఫీసులలో క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందేందుకు ప్రభుత్వం 'మీ డబ్బు మీ హక్కు' ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఖాతాలలో ఉన్న డిపాజిట్లు, భీమా సంస్థలలో మిగిలిపోయిన డబ్బులను సంబంధీకులు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా ఈ నెల 24 నాడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ సేవను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ నుండి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 1 లక్షా 38 వేల ఖాతాలలో 32.7 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నట్లు వివరించారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలనే ఉద్దేశ్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ.ఆర్.డి.ఎ.ఐ., పి.ఎఫ్.ఆర్.డి.ఎ. వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా సంస్థలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయని స్పష్టం చేశారు.

### ప్రయాణికులకు మల మూత్రాలకు అసౌకర్యం కలగకుండా
## మున్సిపల్, ఆర్టీసీ చర్యలు తీసుకోవాలి

**సామాజిక ఆర్టిఐ పర్యావరణ కార్యకర్త షేక్ మన్సూర్ అలీ**




**హుజూర్ నగర్ మహా:** హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల కొత్త బస్టాండు ఆవరణలో మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్ కు తాళాలు వేసి ఉండటం వలన నిత్యం ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు మహిళలు వృద్ధులు దివ్యాంగులు మల మూత్రాల విసర్జన కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని సామాజిక ఆర్టిఐ పర్యావరణ కార్యకర్త షేక్ మన్సూర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొత్త బస్టాండు ఆధునీకరణకు నిధులు విడుదల చేసి ప్రయాణికులకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటుంటే సంబంధిత మున్సిపల్ అధికారులు ఆర్టీసీ అధికారులు మాత్రం ప్రయాణికుల ఇబ్బందులను పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రయాణికులకు ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదన్నారు.ప్రజా ప్రభుత్వంలో మున్సిపల్ అధికారులు ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ మరియు ఆర్టీసీ అధికారులను కోరారు.

## కొలువు దీరిన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు

**ఆలేరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో నూతన సర్పంచ్ లు ,పాలకమండలిలు సోమవారం నాడు పదవీ ప్రమాణ స్వీకారం చేసి భాధ్యతలు స్వీకరించారు మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్ లు బైరాంనగర్ కంపరాజు వెంకటేశ్వర్లు,కొలనుపాక బేదరబోయిన యాకమ్మవెంకటేష్, రాఘవాపురం పరిదె మమతా సంతోష్,శ్రీనివాస పురం వడ్డే శోభన్ బాబు, పటేలు గూడెం గ్యార కుమారస్వామి,గుండ్లగూడెం ఏసిరెడ్డి మంజుల మహేందర్ రెడ్డి,కంద్దిగడ్డతాండ బోరిలాల్ నాయక్,టంగుటూరు జూకంటి అనిల్ కుమార్,సాయిగూడెం గ్యార కవిత,మదనపల్లి చిరిమర్తి రేణుక,కొల్లూరు జనగామ సుధారాణి,శారాజిపేట కంత్తి మధు,తూర్పు గూడెం దూపటి లక్ష్మీ వెంకటేష్,గొలనుకొండ ఇందూరి యాదిరెడ్డి,శర్బనాపురం మొగులగాని నరసయ్య, మంతపురి పసుల సతీష్ రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు ,వార్డ్ సభ్యుల చేత అధికారులు సోమవారం పదవీ ప్రమాణస్వీకారం చేశారు... ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు పాల్గొన్నారు..

## లోక్ ఆదాలత్ నందు 3884 కేసులు పరిష్కారం





- సైబర్ నేరాలకు సంబంధించి 33 కేసుల్లో 11.50 లక్షల నగదు బాధితుల ఖాతాలో జమ
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా మహా:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ నందు న్యాయశాఖతో సమన్వయంగా పని చేసి సూర్యాపేట జిల్లా లో పెండింగ్ లో ఉన్న కేసుల్లో 3884 కేసులను పరిష్కరించడం జరిగిందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ ప్రకటన విడుదల చేశారు సైబర్ మోసాలకు సంబంధించి 33 కేసుల్లో 11 లక్షల 50 వేల రూపాయలను బాధితుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో 446 క్రిమినల్ కేసులు, 1582 ఈపెట్టీ కేసులు, 1856 యం.వి యాక్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కరించడం జరిగినది పోలీస్ శాఖ కోర్టులతో సమన్వయంగా పటిష్టంగా పనిచేయడం వల్ల ఈ కేసులు పరిష్కరించడం సాధ్యమైందని తెలిపారు. దీనికోసం ప్రణాళికతో పనిచేసి పరిష్కరించదగిన కేసులను ముందుగానే గుర్తించాం అన్నారు. ఈ క్రమంలో బాగా పనిచేసిన జిల్లా పోలీస్ శాఖ సిబ్బందిని అభినందించారు

**మరణించిన పోలీసు కుటుంబాలకు అండగా భద్రత ఇన్సూరెన్స్ స్కీమ్**

నూతనకల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన సోమాని నాయక్ కుటుంబానికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ నగదు చెక్కును అందజేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రయాణ సమయంలో సిబ్బంది అత్యంత జాగ్రత్తలు పాటించాలని హెల్మెట్ ధరించాలని విధులకు ముందుగా బయలుదేరి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్ ఐ రామచందర్, అడ్మిన్ ఆర్ఎస్ఐ కె.అశోక్ సిబ్బంది పాల్గొన్నారు .

**ప్రజావాణిలో పిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ కె నరసింహ**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదుదారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.




### సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన
# అమరేందర్ రెడ్డి

**వలిగొండ, మహా :** మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతన పాలక వర్గం సోమవారం కొలువుదిరింది. ప్రత్యేక అధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి నూతనంగా సర్పంచిగా గెలిచిన కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డిని సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లెల్లో పంచాయతీ కిక్కు..

**ఎక్సైజ్ శాఖకు కాసుల పంట..**

**కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో తెగ తాగేశారు..**

**రూ. 253.56 కోట్ల మద్యం విక్రయం**

**కరీంనగర్ మహా :** పంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్యం ఏరులై పారింది. పల్లెల్లో తెగ తాగేశారు. ఎక్సైజ్ శాఖకు కాసుల పంట కురిసింది ఎన్నడూ లేని విధంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయిలో విక్రయాలు కొనసాగడం విశేషం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.253.56 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మందు తెగ తాగేశారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలో 316 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో ఎనిమిది గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగతా గ్రామాల్లో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల సందర్భంగా మద్యం ఏరులై పారింది. వీధి వీధినా ప్రతి పల్లెలో మద్యం పంపిణీ జరిగింది. వార్డు సభ్యుల నుంచి మొదలుకుంటే సర్పంచ్ అభ్యర్థుల వరకు మద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. దీనివల్ల గ్రామాల్లో ఓట్లు సాధించేందుకు ప్రత్యేకంగా దావతులు ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు. మొదటి విడత నామినేషన్లు మొదలుకొని చివరి విడత రిజల్ట్ వరకు పల్లెలు మద్యం నిషాతో మత్తెక్కాయి. ఉమ్మడి కరీంనగర్ ఒకటో తేదీ నుంచి 19వ తేదీ వరకు కేవలం 19 రోజుల్లో రికార్డు స్థాయిలో రూ.253.56 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. కరీంనగర్లో రూ. 89.89 కోట్లు, పెద్దపల్లి జిల్లాలో రూ. 58.30 కోట్లు, సిరిసిల్ల జిల్లాలో రూ. 42.83 కోట్లు, జగిత్యాల జిల్లాలో రూ. 62.54 కోట్ల మందు ఐఎంఎల్ డిపోల నుంచి డిస్పాచ్ అయింది. పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం లభించింది. ఎన్నడూ లేని విధంగా 19 రోజుల్లోనే కరీంనగర్ జిల్లాలో రూ. 253 కోట్ల 56 లక్షలు మద్యం విక్రయాలు కొనసాగడం రికార్డు సృష్టించింది. డిసెంబర్ 31 సందర్భంగా మద్యం అమ్మకాలు విపరీతంగా సాగనున్నాయి. ఆరోజు కూడా రికార్డ్ స్థాయిలో మద్యం విక్రయాలు జరిగే అవకాశం ఉంది.

## ఫామ్ హౌస్ కే పరిమితమై కేసీఆర్
# సమస్యలనే పట్టించుకోలే..

- ఇప్పుడు ఎవరు నమ్మే పరిస్థితి లేదు
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**కరీంనగర్, మహా :** రెండేళ్లుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన ప్రతిపక్ష నేత కేసిఆర్ ఇప్పుడు పార్టీ ప్రమాదంలో ఉండడంతో కాంగ్రెస్ పై విషం చిమ్ముతున్నారని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. కరీంనగర్లోనీ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. జూబ్లీ హిల్స్‌తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా వెల్లడైందన్నారు. మార్పును కోరి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండేళ్ల పాటు ఫామ్‌హౌస్‌కే పరిమితమై ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. అసెంబ్లీలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఇరిగేషన్ అంశంపై చర్చ ఉన్నప్పుడు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని గుర్తు చేశారు. అదే విధంగా ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లులపై చర్చ జరిగినా ఆయన హాజరు కాలేదన్నారు. ప్రజలను అవహేళన చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు పార్టీ ఉనికి ప్రమాదంలో పడిందని భావించి బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గత పాలనలో రాష్ట్ర బడ్జెట్‌ను విచ్చలవిడిగా దుర్వినియోగం చేశారని తీవ్ర విమర్శలు చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి పదవిపై వ్యక్తిగతంగా మాట్లాడటం సరికాదని, ఎవరి దయ దాక్షిణ్యాలతోనూ కుర్చీలో కూర్చోలేదని తెలిపారు. కేటీఆర్‌కు అహంకారం ఎక్కువగా ఉందని, హరీశ్‌రావు బాధ్యతలేని వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో సుడా ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి గ్రామాన్ని గొప్పగా తీర్చిదిద్దుతాం

- సర్పంచ్ మల్లెత్తుల స్వరూప తిరుపతి
- గొల్లపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం..




**కరీంనగర్ మహా :** గొల్లపల్లి గ్రామాన్ని కరీంనగర్ జిల్లాలోనే గొప్పగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ మల్లెత్తుల స్వరూప తిరుపతి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ మల్లెత్తుల స్వరూప తిరుపతి ఉప సర్పంచ్ నీలం కళావతి సాగర్ రెడ్డి వార్డు సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. వారందరితో స్పెషల్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వరూప బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామాన్ని వార్డు సభ్యులు గ్రామస్తుల సహకారంతో అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి దేయంగా ముందుకు సాగుతామని సర్పంచ్ తెలిపారు. గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను గ్రామస్తులు పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, వార్డు సభ్యులు వేల్పుల రమ, చిగుళ్ల రవీందర్, కొమ్మెర సాహిత్య, కాల్వ సురేందర్, కర్ర మణికంఠ, దేవరాజు, మారం శివాని తదితరులు పాల్గొన్నారు.

ABN తెలుగు
మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్
23-12-2025

WWW.MAHAADAILY.COM





# సిద్ధించిన శ్రీధర్ బాబు సంకల్పం..

## మానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఐటీ మంత్రి దుద్దిళ్ల ప్రత్యేక చొరవ..

### మంథనికి మణిహారం.. మరో మైలు రాయి..

### నాడు శ్రీధర్ బాబు వాగ్దానం.. నేడు హామీ అమలుకు శ్రీకారం..

మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.203 కోట్ల మంజూరు చేయించిన మంత్రి

ఆరెంద దామెరకుంట మధ్య 1120 మీటర్ల పొడవు హై లెవల్ బ్రిడ్జి, 9.530 కి.మీ అప్రోచ్ రోడ్ల నిర్మాణం

పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య పెరగనున్న అనుసంధానం..

**కరీంనగర్ -మహా:** అభివృద్ధి చేయాలనే నిరంతర తపన పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే. తప్పకుండా సంకల్పం కూడా సిద్ధిస్తుంది. అలాంటి పట్టుదల ఉన్న నేత ఆ ప్రాంతంలో ఉంటే ఆ నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలోనే రోల్ మాడల్ గా మారుతుంది. అలాంటి నైతే అండగా ఉండి.. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారు. తమ ప్రాంత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు పట్టువదలని విక్రమార్కుడిలా ముందుకు సాగుతున్నారు. ఎన్నో ఏండ్ల కలను నిజం చేసి చూపిస్తున్నారు. తనను ఎన్నుకున్న ప్రజల రుణం తీర్చుకోవడంలో అగ్రభాగాన నిలుస్తున్నారు. అనేక ఏళ్ల నుంచి వర్షా లు వరదల కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు నడు బిగించారు. వరదల వల్ల గ్రామాలకు గ్రామాలే బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండా పోతాయి. చెట్టుకొకరు పుట్టకొకరు తలదాచుకుంటారు. అలాంటి ఇబ్బందులను శాశ్వతం రూపుమాపేందుకు సంకల్పించారు. దశాబ్దాలుగా నెరవేరని కల నేడు నెరవేరుస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో సక్సెస్ సాధించారు. మంథని మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యను దృష్టికి తీసుకెళ్లి మానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఐటీ మంత్రి దుద్దిళ్ల ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ఆర్ అండ్ బీ శాఖ నుంచి రూ.203 కోట్ల నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయించారు. అదే విధంగా ఆరెంద - దామెరకుంట మధ్య 1120 మీటర్ల పొడవు హై లెవల్ బ్రిడ్జి, 9.530 కి.మీ అప్రోచ్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో ఇక్కడి ప్రజల బాధలు తీరనున్నాయి. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. రాష్ట్రంలో నిత్యం బిజీగా ఉంటున్నా ఆ నియోజకవర్గ అభివృద్ధిని మాత్రం పరుగులు పెట్టిస్తున్నారు. ఇంతకీ ఆ నేత ఎవరంటే జనహృదయ నేత, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు.





## మంథనికి మణిహారం.. మరో మైలు రాయి..

నాడు అసెంబ్లీ ఎన్నికల ముందుకు శ్రీధర్ బాబు ప్రజలకు వాగ్దానం చేశారు. ఆ నేడు హామీ అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. మంథని మండలంలోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుంచి బ్రిడ్జి వరకు అటు సైడు దామెరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ. 203 కోట్ల నిధులను ఆర్ అండ్ బీ శాఖ నుంచి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం మంజూరు చేసింది. పెద్దపల్లి జిల్లా, మంథని మండల ప్రజలు, ఇతర మండలాల ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు వెళ్లేందుకు ఈ బ్రిడ్జి సౌకర్యవంతంగా ఉంటుంది. అదే విధంగా మహారాష్ట్ర, కాళేశ్వరం దేవాలయానికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఇతర ప్రదేశాలకు వాహనదారులు ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంత్రి సంకల్పించారు. ఈ మేరకు ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు సాధించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల మంథని, పెద్దపల్లి జిల్లా ప్రజలు ప్రయాణీకులు కాలేశ్వరం వెళ్ళడానికి 25 కిలోమీటర్ల వరకు దూరం తగ్గనుంది. కాలేశ్వరం టూరిజం డెవలప్మెంట్ పెరుగుతుంది. మహారాష్ట్ర ఇతర ప్రదేశాలకు వెళ్లడానికి చాలా సాఫీగా సౌకర్యవంతంగా ఉంటుంది. జయశంకర్ భూపాలపల్లి కాటారం వెళ్లేందుకు దూరభారం తగ్గనుంది. అరెంద, మల్లారం, వెంకటాపూర్, దామెరకుంట ప్రజలకు రవాణా పరంగా వైద్య, విద్య పరంగా చాలా ఉపయోగపడుతుంది. పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కనెక్టివిటీ పెరుగుతుంది. తద్వారా వాణిజ్యవ్యాపార పరంగా అభివృద్ధికి దోహదపడుతుంది.

## కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి పర్యాటకంగా మహర్దశ..

మంథని మండలం ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుంది. టూరిజం డెవలప్మెంట్ హైలెవల్లో ఉంటుంది. కాళేశ్వరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ఇది భారతదేశంలోని ముఖ్యమైన శైవ క్షేత్రాల్లో ఒకటి. ఈ ఆలయాన్ని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంగా పిలుస్తారు. గోదావరి నది దాని ఉపనది ప్రాణహితల సంగమ స్థలంలో ఉంది. దీనిని త్రివేణి సంగమం అంటారు.ఈ క్షేత్రం త్రిలింగ దేశం (మూడు జ్యోతిర్లింగాలు: కాళేశ్వరం, ద్రాక్షారామం, శ్రీశైలం)లో ఒకటిగా గుర్తింపు పొందింది. కాళేశ్వరం ఆలయం యొక్క అతి ముఖ్యమైన విశిష్టత ఒకే పీఠం (పానవట్టం) మీద రెండు శివలింగాలు ఉండడం విశేషం. త్రివేణి సంగమంలో స్నానం చేసి ఆలయ దర్శనం చేయడం ద్వారా భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఇది శైవులకు ముఖ్యమైన తీర్థయాత్ర కేంద్రం, ప్రతి 12 సంవత్సరాలకు పుష్కరాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. కార్తీక మాసం (నవంబర్ మధ్య నుంచి డిసెంబర్ మధ్య వరకు) మహా శివరాత్రి ఉత్సవాలు ఇక్కడ ఘనంగా జరుగుతాయి. భక్తులు అభిషేకాలు, పూజలు చేస్తారు. ఈ క్షేత్రానికి తరుచూ వేలాది మంది భక్తులు కరీంనగర్, వరంగల్ ఖమ్మం మహారాష్ట్ర, చత్తీస్గఢ్ హైదరాబాద్తోపాటు పలు జిల్లాలు, రాష్ట్రాల నుంచి తరలివస్తారు. ఇంతటి మహాద్భుతం గల ఈ క్షేత్రం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల మంథని, పెద్దపల్లి జిల్లా ప్రజలు ప్రయాణికులు కాలేశ్వరం వెళ్ళడానికి 25 కిలోమీటర్ల వరకు దూరం తగ్గనుంది. దాదాపు గంట ఆదా అవుతుంది. కాలేశ్వరం టూరిజం డెవలప్మెంట్ పెరుగుతుంది. పుణ్యక్షేత్రం మరింత ప్రగతి పథంలో పయనిస్తుంది. దీని అంతటికీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషే కారణం. ఇంకా వేలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముంది.





## బ్రిడ్జి నిర్మాణం వల్ల సాఫీగా ప్రయాణం..

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల జిల్లాలు, రాష్ట్రాల మధ్య దూరభారం తగ్గడంతో పాటు ప్రయాణం సాఫీగా సౌకర్యవంతంగా సాగుతుంది. ప్రజలు ఇబ్బందులు పడకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో ఏళ్లనాటి ఇబ్బందులకు చెక్ పెట్టవచ్చు. పెద్దపల్లి జయ శంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య అనుసంధానం పెరగనున్నది. వరదలు, వర్షాలు వచ్చినప్పుడు మంథనిలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటారు. గ్రామాల్లోకి నీరు వరదలు రావడంతో ఉండేందుకు ఇక్కట్లు పడాల్సి వస్తుంది. వాటిని పూర్తిగా రూపుమాపేందుకు మంత్రి శ్రీధర్బాబు ప్రత్యేకంగా వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. అదే విధంగా మహారాష్ట్ర చత్తీస్గఢ్, కాలేశ్వరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఇతర ప్రదేశాలకు వాహనదారులు ప్రయాణికులు వెళ్లేందుకు వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంత్రి సంకల్పించారు. ఈ మేరకు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు. దీంతో ఈ ప్రాంతం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది. బ్రిడ్జి నిర్మాణానికి 203 కోట్ల నిధులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంథని ప్రజలు, ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ప్రజల కష్టాలు తీర్చేందుకే హై లెవెల్ వంతెన నిర్మాణం..

### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజల కష్టాలు తీర్చేందుకే హై లెవెల్ వంతెన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఇక్కడ ప్రజలు పడుతున్న కష్టాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాను. వర్షా లు వరదలు వచ్చిన సమయంలో ఇక్కడి ప్రజల బాధలు వర్ణాతీతం. ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు హై లెవెల్ వంతెన నిర్మాణం శరణ్యమని భావించాం. అదేవిధంగా పెద్దపెల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య అనుసంధానం పెరగనుంది. అదేవిధంగా మహారాష్ట్ర చత్తీస్ గడ్ కాలేశ్వరం క్షేత్రానికి రాకపోకలు సౌలభ్యంగా ఉంటాయి. ప్రజలకు ప్రయాణికులకు మేలు జరుగుతుంది. ఇందుకు ముఖ్యమంత్రి స్పందించి ప్రత్యేకంగా ఆర్ అండ్ బి శాఖ నుంచి 203 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. గతంలో ఇక్కడి ప్రజలకు వాగ్దానం చేశాను. ఆ హామీ మేరకు హై లెవెల్ వంతెన నిర్మాణానికి 203 కోట్లు మంజూరు చేయించాను. నిధుల మంజూరుకు నేను ప్రత్యేకంగా కృషి చేశాను. ఆ వాగ్దానం మేరకు హామీని నిలబెట్టుకున్నాను. హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాను. ఇక్కడి ప్రాంతం అభివృద్ధి.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పాటుపడతాను.

# ధ్యాన మార్గం ప్రపంచానికి ఆదర్శం

- ధ్యానుల చే జనసంద్రంగా మారిన మహేశ్వర మహా పిరమిడ్
- ధ్యానం అనేది ఆనందం కోసమే అని పత్రీజీ చెప్పేవారు
- ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్స్, ఆధ్యాత్మిక వేత్తలు 'రామ్-లక్ష్మణ్'

**ఆమనగల్లు, మహా:** కడ్తాల్ మండలం హనుమాస్ పల్లి మహేశ్వర మహా పిరమిడ్ లో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహా యాగం వేడుకలు సోమవారం రెండవ రోజు సంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా పిరమిడ్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో నిర్వహించిన సామూహిక అఖండ ధ్యానంలో వందలాది మంది పాల్గొనడం తో పిరమిడ్ ప్రాంగణం ధ్యానులచే జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా పరిమళ పత్రీజీ మాట్లాడుతూ భారతీయుల ధ్యాన మార్గం ప్రపంచానికి ఆదర్శమని. ధ్యానం ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని అన్నారు మాస్టర్లు ధ్యానం యొక్క విశిష్టత, అవశ్యకతను వివరించారు. అనంతరం సంగీతం, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు, ధ్యాన మాస్టర్లు, ధ్యానులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.












## గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- చీపునుంతల నూతన గ్రామ సర్పంచిగా గుజ్జులా లక్ష్మమ్మ ప్రమాణ స్వీకారం
- జిల్లాలోనే చీపునుంతల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**తలకొండపల్లి మహా:** తలకొండ పల్లి మండలం చీపునుంతల నూతన గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన గుజ్జులా లక్ష్మమ్మ, మరియు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జులా లక్ష్మమ్మ మాట్లాడుతూ... చీపునుంతల గ్రామాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలు నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి తగిన న్యాయం చేసి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలందరికీ సమన్యాయం చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.




## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం..

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండా గ్రామంలో నూతన సర్పంచ్ బుజ్జి గోపాల్ నాయక్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర దేవా నాయక్ పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో కొలువుదీరిన పాలకవర్గం

**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ మండలం ముచ్చింతల్, మదనపల్లి గ్రామలో నూతన సర్పంచిగా కత్తుల సుభాష్, కృష్ మోని మౌనిక ఆంజనేయులు ముదిరాజ్, ఉప సర్పంచ్లుగా, వార్డు సభ్యులను ప్రత్యేక అధికారి సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## బూర్ణ సాయిని సత్కరించిన గ్రామస్తులు

**హన్మకొండ మహా;** హనుమకొండ జిల్లా హసనపర్తి మండలం ముచ్చర్ల నాగారం గ్రామంలో, గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ కు, వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు చేతుల మీదుగా ఘనంగా జరిగింది. కాగా నాగరం గ్రామంలోని పదో వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థి బూర్ణ సాయి అతి చిన్న వయసులో అభ్యర్థిగా గెలుపొందాడాని ఇందుకుగాను నాగారం గ్రామానికి చెందిన లావణ్య సంతోష్ దంపతులు కలిసి సాయికి గజమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న మాక్ ఎక్సర్సైజ్

### స్వయంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డిఎంఏ) జారీ చేసిన ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ఒకే భారీ వర్షాలు కురిసి, వరదలు లాంటి విపత్తులు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం ఎలా స్పందించాలి, సహాయక చర్యలు ఎలా సమన్వయంతో నిర్వహించాలనే అంశాల పై ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాక్ డ్రిల్ నిర్వహించారు. సహాయక బృందాలు చేపట్టిన మాక్ డ్రిల్ కార్యక్రమాలు వరంగల్ నగర ప్రజలకు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మాక్ డ్రిల్ ను వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, నవయుగ కాలనీలలో ఏక కాలంలో నిర్వహించారు. నిరంతర భారీ వర్షాల కారణంగా వరదలు, చెరువులు నిండి పోవడం, రహదారులు దెబ్బతినడం, ప్రజలు, పశువులు నీటిలో చిక్కుకుపోవడం, కాలనీలు నీట మునగడం వంటి విపత్కర పరిస్థితులను ఊహించి ఈ అభ్యాసం చేపట్టబడింది. ముఖ్యంగా చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో, నవయుగ కాలనీ తదితర ప్రాంతాలలో వరద పరిస్థితులను సృష్టించి, వాటికి సంబంధించిన సహాయక చర్యలను ప్రత్యక్షంగా అమలు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డ్రిల్ సాధారణ పరిశీలకులు గద్వాల డీఎఫ్ఓ అశోక్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిసిపి అంకిత్, ఏఎస్పీ శుభం ప్రకాష్ , వరంగల్ ఆర్డీవో సుమా, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, తో పాటు సహాయక చర్యల మాక్ డ్రిల్ పర్యవేక్షించారు వర్షాల వలన వరదలు సంభవించి చెరువు నిండి నీటి ప్రవాహం లో చిక్కుకున్న పశువులను, నీటిలో మునిగి కొట్టుకు పోతున్న వ్యక్తులను, నీటి లో చిక్కుకు పోయిన వ్యక్తులను రక్షించేందుకు సహాయక చర్యల్లో అగ్నిమాపక శాఖ నుండి 35 మంది, పోలీస్ శాఖ నుండి 35 మంది, ఎస్ డీ ఆర్ ఎఫ్ సిబ్బంది 12 మంది, ఆపదమిత్ర వాలంటీర్లు 30 మంది, ఇతర శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో రక్షణ సహాయక చర్యలు మాక్ డ్రిల్ చేపట్టారు. కలెక్టర్ మాక్ డ్రిల్ ను స్వయంగా పర్యవేక్షిస్తూ దగ్గరనుండి సహాయక చర్యలు పరిశీలించారు. వరద నీటితో ముంపునకు గురైన నవయుగ కాలనీలోని ఇళ్ల నుండి ప్రజలను ఎస్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలు రోప్ తాళ్లు, బోట్లు, స్ట్రెచర్ల సహాయంతో మహిళలు చిన్నారులు వృద్ధులను రెస్క్యూ బృందాలు కాపాడాయి. వరదల్లో చిక్కుకున్న వారిని సహాయక బృందాలు అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలను సాగించారు. వరద నీటిలో ముంపునకు గురైన బాధితులు ఇళ్లపైకి చేరగా వారికి ఆహార ప్యాకెట్ల తోపాటు నీళ్ల సీసాలను డ్రోన్ల సహాయంతో అందించారు. వరద నీటిలో చిక్కుకున్న ఒక్కొక్క ఇంటికి రెస్క్యూ బృందాలు చేరుకొని వారికి ధైర్యం చెబుతూ సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. వరదల్లో నీట మునిగిన ఇండ్లలోని ప్రజలకు డ్రోన్ల సహాయంతో మంచినీటి బాటిల్స్, మందులు, నిత్యావసరాలు అందించారు. వరద ముంపు నుండి బయటికి తీసుకు వచ్చిన ప్రజలను పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. లైఫ్ బోట్, లైఫ్ జాకెట్, స్ట్రెచర్, రోప్ తాళ్ల సహాయంతో సహాయక చర్యలను రెస్క్యూ బృందాలు సాగించారు. చిన్న వడ్డేపల్లి చెరువు వరద నీటిలో కొట్టుకుపోతున్న వారిని లైఫ్ బోటు తో రెస్క్యూ బృందం సభ్యులు కాపాడారు. బాధితులకు ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్య సహాయం కోసం సమీపంలోని దేశాయిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 వాహనంలో తరలించారు. అదేవిధంగా వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్న పశుసంపదను రెస్క్యూ బృందాలు రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. వరదలు వరద ప్రవాహంలో చిక్కుకున్న బాధితులను వాహనాల్లో పునరావాస కేంద్రాలకు, ప్రథమ చికిత్స కేంద్రానికి తరలించారు. పునరావాస కేంద్రంలో కాలనీ ప్రజల కోసం బెడ్స్, బ్లాంకెట్స్, తదితర నిత్యావసరాల సౌకర్యాలను కల్పించారు.



**మాక్ ఎక్సర్సైజ్ ను పరిశీలించిన మేయర్, జిల్లా కలెక్టర్**

నవయుగ కాలనీ, చిన్న వడ్డేపల్లి ప్రాంతం వద్ద రెస్క్యూ బృందాలు చేపట్టిన మాక్ ఎక్సర్సైజ్ ను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి క్షేత్రస్థాయిలో అక్కడే ఉండి సహాయక చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. విపత్తు సమయంలో అధికారులు చేరుకునే లోపే నగర ప్రజలు సాధ్యమైనంత వరకు స్వయంగా సహాయ కార్యక్రమాలు చేపట్టుకోవాలన్నారు.

విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ పరిశీలకులు పరిశీలకులు గద్వాల డీఎఫ్ఓ అశోక్, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య ఉద్దేశం విపత్తుల వల్ల ఒక్క ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకే ఈలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీవోలు ఉమారాణి, సుమ, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, విద్యుత్ ఎస్ ఈ గౌతమ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజిఎం సూపరింటెండెంట్ హరీష్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ కమీషనర్లు సమ్మయ్య, ప్రసన్నరాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ రెడ్డి, తహసిల్దార్లు శ్రీకాంత్ మహమ్మద్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ఇస్కాన్ అందిస్తున్న సేవలు అనిర్వచనీయం

- పేద విద్యార్థుల ఆకలి తీరుస్తున్న అక్షయ పాత్ర
- రాష్ట్ర దేవాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- అక్షయ పాత్ర సెంట్రల్ హబ్ ను ప్రారంభించిన మంత్రి
- పాల్గొన్న మేయర్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**వరంగల్ మహా;** పేద విద్యార్థుల ఆకలి తీరుస్తున్న అక్షయ పాత్ర సేవలు అనిర్వచనీయం అని రాష్ట్ర దేవాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. వరంగల్ నగర పరిధి 14 వ డివిజన్ ఎనుమాముల ప్రాంతం లో ఇస్కాన్ అక్షయ పాత్ర ఆధ్వర్యం లో సామాజిక సేవా కార్యక్రమం (సి ఎస్ ఆర్) లో భాగంగా హెచ్ డి బి సహకారం తో అధునాతనంగా ఏర్పాటు చేసిన వంటశాల యంత్రాలను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ ఇస్కాన్ సేవా సంస్థ వారు ప్రపంచానికి అందిస్తున్న సేవలు అనిర్వచనీయం, అభినందనీయమని కొనియాడారు. ఎనుమాముల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన కిచెన్ యంత్రాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం జరిగిందని, ప్రపంచ వ్యాప్తం గా ఇస్కాన్ అంటే తెలియని వారు ఉండరని అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్ఠలు పొందిన ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ అని కృష్ణ చైతన్యాన్ని విశ్వ వ్యాప్తం చేయడానికి ఏర్పడిందని అనేక విద్యా సంస్థలను సంస్థ నడుపుతుందని హరే కృష్ణ సంకీర్తన ఉచిత ప్రసాద వితరణ ఎంతో ప్రసిద్ధి చెందినదని తెలుగు రాష్ట్రాల్లో వీరు నిర్మించిన ఆలయాలు ఎంతో ప్రతిష్ట పొందాయని అక్షయ పాత్ర ఫౌండేషన్ అనునది ఇస్కాన్ కు అనుబంధం గా పని చేస్తుందని ఈ సంస్థ బెంగుళూరు కేంద్రం గా ప్రారంభించబడి ఆకలి కారణం గా ఏ బిడ్డ చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యం తో ప్రారంభించారని, నగరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం (ఎం డి ఎం)లో భాగంగా నాణ్యమైన రుచికరమైన వేడి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని నడుపుతున్న అతిపెద్ద సంస్థ ఇదేనని అన్నారు. కేంద్రీ కృతంగా ఏర్పాటు చేయబడిన వంటశాలలో వండడం ద్వారా లక్షలాదిమంది పిల్లలకు భోజనాన్ని అందిస్తున్నారని, గంటలో 40 వేల చపాతీ లను తయారు చేసే యంత్ర సామాగ్రి వీరి వద్ద ఉందని అన్నారు. భారతదేశంలో 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న 22 వేల ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు ప్రతిరోజు 20 లక్షల పైచిలుకు విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆయా రాష్ట్రాల సహకారంతో నడుస్తున్నాయని, ఒక సంఘటన లో వీధి కుక్కలు పిల్లలు ఆహారం కోసం కోట్లాడు కోవడం చూసి చలించిపోయి ఈ సంస్థకు అంకురార్పణ చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా అవసరార్థులకు ఆహారాన్ని అందించడంతోపాటు కృష్ణ భక్తిని పిల్లలలో నింపడానికి సంకల్పించడం వారి దార్శనికత కు నిదర్శనం అని హరే రామ హరే కృష్ణ అంటే తెలియని వారు ఉండరని అన్నారు. చాలామంది విదేశీయులు ఇక్కడికి వచ్చి సేవలు అందిస్తారని, ఈ ప్రాంతంలో కిచెన్ యంత్ర సామాగ్రి ఏర్పాటుకు సహకారం అందించిన హెచ్ డి బి యాజమాన్యాన్ని ఈ సందర్భం గా మంత్రి అభినందించారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు హైదరాబాద్ లో కిచెన్ ఏర్పాటు కు స్థలం అడిగిన నేపథ్యంలో 2 ఎకరాలు కేటాయించడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాల కోసం ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఈ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు, మేయర్ కు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సెంట్రలైజ్డ్ హైజినిక్ అధునాతన వంటశాలను ఏర్పాటుచేసి ఆహారాన్ని అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని పౌష్టికాహారం తో కూడిన ఆహారాన్ని ఇవ్వాలనే సంకల్పంతో కిచెన్ ను ఏర్పాటు చేయడం సంతోషం గా ఉందని మిల్లెట్స్ తో పాటు పిల్లందరికి ఆహారాన్ని అందించడానికి శ్రీకారం చుట్టారని, అన్నపూర్ణ పథకం కింద నిరు పేద వర్గాలకు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక శాసనసభ్యుల ఆదేశం మేరకు అన్నపూర్ణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మార్కెట్ అవసరాల కోసం అనేకమంది పేద రైతులు వస్తుంటారని వారికి ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ ప్రాంతంలో రూ. 5 భోజనాన్ని అందించడానికి అన్నపూర్ణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని స్లం ప్రాంతాలు, రైల్వే స్టేషన్ లు బస్ స్టాండ్ లు కోర్టు ఆవరణ జడ్ పి కార్యాలయ ప్రాంతాల్లో అన్నపూర్ణ కేంద్రాలు ఏర్పాటు చేశామని మేయర్ తెలిపారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ అనే విధంగా అక్షయ ఫౌండేషన్ వారు పని చేస్తున్నారని మంత్రి వర్యులు తెలిపినట్టు బలహీన వర్గాల ఆకలిని తీర్చడానికి ఆహారాన్ని అందించడం ఆహ్వానించదగ్గ పరిణామం అని సి ఎస్ ఆర్ ఫండ్ లో భాగంగా కిచెన్ ఏర్పాటు చేయడానికి హెచ్ డి బి సి నుండి నిధులు అందించడం జరిగిందని ఇందులో స్టెరిలైజ్డ్ యంత్రాలను ఉపయోగిస్తారని వంట ప్రక్రియ యావత్తు యంత్రాల ద్వారా జరుగుతుందని దీని వల్ల హైజీనిక్ కు అవకాశం ఉంటుందని మంత్రి ,తన యొక్క నియోజక వర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లల కోసం ఆహారాన్ని ఇక్కడి నుండే సరఫరా చేస్తారని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు.




### పులిగిల్ల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో
# శ్రీనివాస్ రామానుజన్ గణిత దినోత్సవం

**పరకాల మహా:** ప్రపంచ ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతిని డిసెంబర్ 22న పురస్కరించుకొని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి అధ్యక్షత వహించగా, సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పద్మ ,కవిత ,ప్రదీప్ ,రాజేష్, నిరోషా అంగన్వాడి టీచర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ గణిత రంగానికి చేసిన విశిష్ట సేవలను విద్యార్థులకు సరళంగా వివరించారు. గణితంపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత క్విజ్ పోటీలు, చిన్న గణిత సమస్యల పరిష్కార కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ గణితం మన రోజువారీ జీవితంలో ఎంతో అవసరమని, భయపడాల్సిన విషయం కాదని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా శ్రీనివాస్ రామానుజన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని గణితాన్ని ప్రేమించాలని విద్యార్థులకు సూచించారు క్విజ్ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు....




# అయ్యప్ప దీక్ష నియమావళి పుస్తక ఆవిష్కరణ

**వరంగల్ మహా;** వరంగల్ అయ్యప్ప సుమాంజలి వారు సోమవారం అయ్యప్ప స్వామి దీక్ష నియమావళి పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం వరంగల్ నగరం పాపయ్య పేట్ చమన్ లోని మణికంఠ హోటల్ నందు ఈ నియమావళి ఆరవ ప్రచురణ పుస్తకం అయ్యప్ప స్వాములు, గురు స్వాముల చేతుల మీదుగా పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక ఆవిష్కరణ చేస్తూ అయ్యప్ప సుమాంజలి అధ్యక్షులు గందె నవీన్ మాట్లాడుతూ స్వాములకు అయ్యప్ప దీక్షా విధానం తో పాటు నియమావళి గురించి వివరిస్తూ దీక్షలో అయ్యప్ప స్వాములు ఏ విధంగా ఉండాలి, సనాతన సాంప్రదాయ పద్ధతిలో నియమాలను ఎలా ఆచరించాలనే విషయాలను అయ్యప్ప భక్తులకు సులభంగా అర్థమయ్యే విధంగా పుస్తక ప్రచురణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అధ్యక్షులు ఆవురుపెల్లి శ్రీకాంత్ గురు స్వామి శబరిమల అయ్యప్ప సేవా సమాజం గౌరవ అధ్యక్షులు అక్కినపల్లి అంజయ్య, శబరిమల అయ్యప్ప సేవా సమాజం పరపతి సంఘం అధ్యక్షులు గందె నవీన్ కుమార్ గురు స్వామి, పెండ్లి రాజు గోపిశెట్టి కరుణాకర్, కోకా చలపతిరావు గురుస్వామి, మురికి కరుణాకర్, శ్రీరాముల సురేష్, యాద మురళి గురుస్వామి, తదితరుల పాల్గొన్నారు.




# తప్పుడు కేసులకు ఫలితం ముగ్గురి సస్పెన్షన్

### పూర్వ ఏసీపీతో సహా ఇన్స్ స్పెక్టర్, ఎస్ఐ లను సస్పెండ్ చేసిన డీజిపి



**వరంగల్ మహా;** గతంలో వరంగల్ సబ్ డివిజన్ లో ఏసీపీ గా విధులు నిర్వహించిన నందిరాం నాయక్ తో పాటు ప్రస్తుతం సిసిఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఇన్స్ స్పెక్టర్ గోపి తో పాటు పరకాల పట్టణంలో ప్రస్తుతం ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న విఠల్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసే సమయంలో మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లుగా ఫిర్యాదులు రావడంతో దీని పై సమగ్ర విచారణ జరిపి అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ముగ్గురు పోలీస్ అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని తెలుస్తోంది. విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులు ఎవరైనా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి , అవినీతికి కొమ్ము కాసి, తప్పుడు కేసులు పెట్టిన ఇలాంటి అధికారుల పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోలీస్ అధికారుల పై వేటు వేయడం పట్ల పోలీసుల పై ప్రజలకు నమ్మకం పెరుగుతోందని భావించవచ్చు. అసలు పై ఉన్నత అధికారి నిబద్ధత, నిజాయితీగా కలిగి ఉంటే కిందిస్థాయి అధికారులకు ఇలాంటి పరిస్థితి రాక పోవచ్చునని వరంగల్ సబ్ డివిజన్ పోలీసులు చర్చించు కుంటున్నారు

# అర్హులైన జర్నలిస్టుల జాబితా అందజేత

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం 12వ డివిజన్ పరిధిలోని దేశాయిపేట లక్ష్మి టౌన్ షిప్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ అర్హులైన జర్నలిస్టుల జాబితాను సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కు అందజేశారు. వరంగల్ ఓ సిటీ క్యాంప్ కార్యాలయంలో ఆయనను టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్, టీడబ్ల్యూజే (ఎఫ్) జిల్లా అధ్యక్షుడు జొక్కుల విజయ్ కుమార్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, టీఎస్జేయూ (ఎన్యూజేఐ) జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ ఆధ్వర్యంలో అర్హుల జాబితాను అందజేశారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు దంపతుల నిర్ణయం మేరకు పది సంవత్సరాల కాలపరిమితి ప్రామాణికంగా తీసుకొని జాబితాను రూపొందించినట్లు వారు వెల్లడించారు. ఇటీవల జర్నలిస్టులతో జరిగిన సమావేశంలో కొండా మురళీధర్ చెప్పిన నియమ నిబంధనల మేరకు నాలుగు యూనియన్ల ప్రతినిధులు కలిసి జాబితాను తయారు చేసినట్లు వారు తెలిపారు. ఈ మేరకు కొండా మురళీధర్ రావు సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. త్వరలోనే జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇళ్లను అందజేస్తామన్నారు.



# గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి

**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**మొయినాబాద్ మహా:** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరాంనగర్ గ్రామ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిదిగా పాల్గొని నూతన పాలకవర్గాన్ని శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామాల అభి వృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, దేశంలో పేదలకు ఉపాధిహామీ పథకం 100 రోజుల నుంచి 120 రోజుల వరకు పెంచారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరేది ఒకటేనని మన దేశ అభివృద్ధితో పాటు గ్రామాలు అభివృధి చెందాలని, నూతన పాలకవర్గం పై నాకు నమ్మకం ఉంది. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని, గ్రామాల అభివృద్ధికి నా పూర్తి సహకారం అందిస్తానని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, అంజన్ కుమార్ గౌడ్, కంజర్ల ప్రకాష్, చన్వెల్లి ప్రభాకర్ రెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు మాదాపురం శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గం

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**




**రాజేంద్రనగర్, మహా :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును జి రాంజీ అని పేరు మార్చడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తీవ్రంగా మండిపడ్డారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మోడీ ప్రభుత్వంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో గాంధీ పేరును తొలగించి జి రామ్ జి అని మార్చడాని వ్యతిరేకిస్తూ సోమవారం సిపిఐ రంగారెడ్డి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును జిరామ్జీ అని పేరు మార్చి మత రాజకీయాలు చేస్తున్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగి దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా కేంద్రం ప్రభుత్వం కుట్రలు చేస్తుంది ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గత ప్రభుత్వాలు పెట్టిన మహాత్మా గాంధీ పేరు మార్చడం వెనకాల అంతర్యం ఏమిటన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం భారతదేశ లౌకిక విలువలను తుంగలో తొక్కి మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా చట్టసభలలో కూడా ఇలాంటి పేర్లు వాడడం బాధాకరమన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు యధావిధిగా కొనసాగించాలి. ఆ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగరావు, పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, రామకృష్ణ , ఆర్ గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం ,పలనాటి యాదయ్య, బాతరాజు, నరసింహ, కె నరసింహారెడ్డి, కే చందు యాదవ్, సత్తిరెడ్డి, ఎండి షకిల్, శ్రీనివాస్ ,ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు సుధాకర్. జిల్లా సమితి సభ్యులు సక్రు నాయక్, జిల్లెల కృష్ణ, కమలమ్మ, మహమూద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గార క్రాంతి కుమార్. వెంకటరమణా రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజనలో ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా జరిగాయి

**హైకోర్టులో బీజేపీ నాయకుల పిటిషన్..**



**రాజేంద్రనగర్, మహా :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన డివిజన్ విభజన ప్రక్రియలో అనేక అవకతవకలు, ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన నిర్ణయాలు జరిగాయి. ఈ అంశంపై బిజెపి నాయకులు నారగూడెం మల్లారెడ్డి, పొన్నామోని మల్లేష్ యాదవ్, సొల్కర్ రెడ్డి,విజయ్ కుమార్, దేవర శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, రాజు, వెంకటేష్. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. డివిజన్లో పునర్విభజనలో ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక పరిస్థితులు, జనాభాను పరిగణనలోకి తీసుకోకుండా చేపట్టారు. ఈ విభజన వల్ల ప్రజలకు పరిపాలనా ఇబ్బందులు, అభివృద్ధి అసమానతలు, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యంలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లాం. అలాగే, సంబంధిత నిబంధనలు, చట్టపరమైన విధానాలను పూర్తిగా పాటించకుండా డివిజన్ విభజన చేపట్టడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్లో పేర్కొన్నారు. ఈ అంశంపై తక్షణమే స్టే విధించాలని, ప్రజల ప్రయోజనాలను కాపాడే విధంగా సరైన మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టును కోరారు.ప్రజల హక్కులు, స్థానిక స్వయంపాలన వ్యవస్థ బలోపేతం కోసం ఈ న్యాయపోరాటం కొనసాగుతుందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలి....






**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల, తలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయితీల సర్పంచులు, వార్డు మెంబర్ల ప్రమాణస్వీకారం సోమవారం ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారుల చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామసర్పంచ్, వార్డు మెంబర్లకు ప్రమాణ స్వీకారం చేయించారు. కడ్తాల మండల కేంద్రంలో ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరయ్యారు.గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పలువురు హాజరైన అతిధులు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.ఈకార్యక్రమంలో వివిధ పార్టీల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో కొలువు దీరిన పాలకవర్గం

**సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన రాళ్ల బండి ఐయిలమ్మ**



**రాజేంద్రనగర్ మహా ;** గ్రామపంచాయతీలలో కొలువుదీరిన పాలకవర్గం. శంషాబాద్ మండలం జూకల్ గ్రామంలో సోమవారం ప్రత్యేక అధికారి నూతన సర్పంచ్ గా రాళ్ల బండి ఐయిలమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం మహోత్సవానికి భారీగా తరలివచ్చిన గ్రామస్తులు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో రాళ్ల బండి ప్రసాద్ బండారి శేఖర్, మహేందర్, వెంకటేష్, రాజు, సిద్దేశ్వర్, శ్రీనివాస్, పోచయ్య, సాయికుమార్, సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# ఆరుష్ హాస్పిటల్ పేరు మార్పిడిపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు

- రిటైర్డ్ డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు పై ఆరోపణలు
- అర్హత లేని వైద్యులచే వైద్యం రోగుల మృతి
- వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో పలు కేసులు
- ఆరుష్ హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేయాలి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేరు మార్పిడి పై కలెక్టర్ కార్యాలయంలో, రిటైర్డ్ డిఎంహెచ్ఓపై, డాక్టర్ దేవేందర్ ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి హస్తినాపురంలోని అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేరు మార్పిడి పై అక్రమాలు జరిగాయని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డాక్టర్ దేవేందర్ ఫిర్యాదు చేశారు. జిల్లా రిటైర్డ్ డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు గత సంవత్సరం, పలు అక్రమాలకు పాల్పడ్డట్లు సాక్షాదారాలతో కలెక్టర్ కార్యాలయంలో అందించారు. వైద్య చట్టాలకు పూర్తి విరుద్ధంగా హాస్పిటల్ పై పలు కేసులు ఉండగానే పేరు మార్పిడి చేశారని, మాజీ డిఎంహెచ్వో, జిల్లా వైద్యాధికారి డెమో శ్రీనివాస్ పై ఫిర్యాదులు చేశారు. నల్గొండ జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలు నిర్వహిస్తున్న ఓ డాక్టర్ హస్తినాపురంలోని, ఆరుష్ హాస్పిటల్ కి మెడికల్ డైరెక్టర్గా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఫిర్యాదుల పేర్కొన్నారు. గతంలో అరుణ హాస్పిటల్ కి మెడికల్ డైరెక్టర్గా డాక్టర్ దేవేందర్ పనిచేశారు. హాస్పిటల్ పేరు మార్పిడి తర్వాత తాత్కాలిక అనుమతులు లేకుండానే నేరుగా శాశ్వత అనుమతులు మంజూరు చేశారని ఆరోపించారు. అర్హత లేని వైద్యులు వైద్యం అందించడం ద్వారా పలువురు మృతి చెందారని, దీనిపై వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదు అయినట్లు సాక్షాదారాలు అందించారు. సమాజంలో ఇలాంటి వైద్యులు చాలా ప్రమాదకరమని, వెంటనే ఇలాంటి వాటిని అరికట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత ఆరుష్ హాస్పిటల్ కి రిహాబిటేషన్ నిర్వహణకై అనుమతులు పొందడానికి ప్రయత్నిస్తున్నారని దానికి అనుమతులు ఇస్తే మరింతమంది చావుకు కారణమైనట్టే అని తెలిపారు. వెంటనే ఆరుష్ హాస్పిటల్ పేరు మార్పిడి పై, రిజిస్ట్రేషన్ తీరుపై ఎంక్వయిరీ చేసి రిటైర్డ్ డిఎంహెచ్వో, ప్రస్తుత డెమో శ్రీనివాస్ పై కఠిన చర్యలకు ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదులో డాక్టర్ దేవేందర్ పేర్కొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత

**సత్వరమే పరిష్కరించాలి అధికారులకు ఆదేశాలు : జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్తనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి(రెవెన్యూ) సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, (రెవెన్యూ) డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (29) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలి

**వాసవి విద్యాసంస్థల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ప్రజల నమ్మకాన్ని గౌరవిస్తూ సేవాభావంతో బేగంపేట నూతన పాలకవర్గం ముందుకు సాగాలని మాదారం రమేష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం, బేగంపేట గ్రామ ఆరవ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన జాపాల పూజ హరిబాబు, ఉప సర్పంచ్, వారి పాలకవర్గానికి, వాసవి విద్యాసంస్థల చైర్మన్ మాధవరం రమేష్‌గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బేగంపేట గ్రామాభివృద్ధి, ప్రజాసేవ, మంచి పాలనతో మీ నాయకత్వం గ్రామానికి కొత్త వెలుగు నింపాలని కోరారు. ప్రజల నమ్మకాన్ని గౌరవిస్తూ సత్యనిష్ఠతో సేవాభావంతో, కొత్త వరవడితో గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ జాపాల పూజిత మాట్లాడుతూ... గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటానని తెలియడం జరిగింది.

## గ్రామ పంచాయతిలో కొలువుదీరిన

# నూతన పాలకవర్గం

**ప్రమాణస్వీకారం చేసిన నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు..**



**మొయినాబాద్ మహా:** గ్రామాలలో నూతన పాలకవర్గం కొలువుదీరాయి. గ్రామాల్లో ప్రమాణస్వీకారం సందడి నెలకొంది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ పదవి బాధ్యతలను స్వీకరించారు. సోమవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. మొయినాబాద్ మండల పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలు 166 వార్డులు ఉండగా.. అందులో 9మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం కాగా 19 సర్పంచ్, 157 వార్డులకు ఎన్నికలు జరిగాయి. మొత్తంగా 19 మంది సర్పంచ్ లు 166 మంది వార్డు సభ్యులుగా గెలిచారు. అనంతరం ఉప సర్పంచ్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ఆయా గ్రామపంచాయతీలలో ప్రమాణ స్వీకారం చేశారు. కొన్ని గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అద్దాపూర్ గ్రామ సర్పంచ్ గా మద్యపాగ కృష్ణ 10:30 గంటలకు న్యాయవాది కడుమూరి ఆనంద్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. శ్రీరాంనగర్ గ్రామంలో స్థానిక చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో ఏర్పుల గీతా మహిపాల్, రెడ్డిపల్లి, బాకారం గ్రామలలో సైతం ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదగా సర్పంచ్ గా వెంకటేష్ గౌడ్, షాపురం రాజు, ఎత్బర్ పల్లి గ్రామంలో చింతకింది ప్రవీణ్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో మేడిపల్లి గ్రామంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే బిజెపి ఇన్చార్జి కెఎస్.రత్నం చేతుల మీదగా మల్కాపురం శ్రీనివాస్ లు ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమలలో ఆయా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యారులకు స్వెట్టర్ల పంపిణీ

**మొయినాబాద్ మహా:** చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఆరోగ్యం కోసం తోడు నీడ ఫౌండేషన్ అండగా నిలిచింది. మొయినాబాద్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం గలలో ప్రభుత్వ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరి స్వెట్టర్లను అందజేశారు.ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ.. శివారు గ్రామాల్లోని నిరుపేద విద్యార్థులు చలి తీవ్రత వల్ల పడుతున్న ఇబ్బందులను గమనించి. విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేశామని, విద్యార్థులు చదువుపై ఏకాగ్రత వహించాలనే ఉద్దేశంతో తమ ఫౌండేషన్ తరపున ఈ చిన్న సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ రాజేష్, పాఠశాల హెడ్ మాస్టర్,ముజీబ్ ,రవీందర్ , శివ కుమార్, పూర్ణ చంద్రరావు,శకుంతల, కవిత, సుధాకర్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు రాజేశ్వరి, రాజేష్ లకు ధన్యవాదాలు తెలుపుతూ.. పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తామని చెప్పారు.

# న్యాయవాదుల కోసం ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలి

**ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్**




**ఆమనగల్లు, మహా:** న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాధిలాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆమనగల్ పట్టణంలోని జూనియర్ కోర్టు ఆవరణలో చలో సెక్రటేరియట్ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు హనుమంత్ రెడ్డి. ఫణీంద్ర భార్గవ్ రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి. కార్యదర్శి కార్తీక్. షాద్ నగర్ అధ్యక్షులు వేణుగోపాలరావు. మహేశ్వరం అధ్యక్షులు హరికిషన్ గౌడ్. కార్యదర్శి సుభాష్ రెడ్డి. ఖుషి ఫౌండేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది మడుపు శశికాంత్ లతోపాటు వివిధ ప్రాంతాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా చాలామంది న్యాయవాదులు దాడులకు గురయ్యారని, అంతేకాక కొన్ని ప్రాంతాల్లో దుండగుల చేతుల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని తెలిపారు. న్యాయవాదులతోపాటు వారి కుటుంబాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆమనగల్లు జూనియర్ కోర్టు ప్రాంగణం నుండి న్యాయవాదులు పాదయాత్రతో హైదరాబాద్ సెక్రటేరియట్ కు బయలుదేరారు. ఈనెల 24న హైదరాబాద్ చేరుకుని అడ్వకేట్ జనరల్ కు. లా సెక్రటరీ కి ముఖ్యమంత్రి గారిని కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాధిలాల్. ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్. ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ. సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్. కోశాధికారి కొప్పు కృష్ణ. లైబ్రరీ కార్యదర్శి వసుప్పుల మల్లేష్. క్రీడా కార్యదర్శి ఏ శేఖర్. సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ. చిందం కృష్ణయ్య. న్యాయవాదులు మధు గౌడ్, జగన్ గౌడ్, సంతోష్. ఆంజనేయులు.దేవేందర్. శివ శంకర్. మహేశ్వర్. మహేష్, బిక్యనాయక్. శ్రీనివాస్, శిరీష్. శ్రీశైలం, రమేష్. శిరీష. సునీత తదితరులు ఉన్నారు. అమనగల్లు పట్టణము నుండి హైదరాబాద్ చలో సెక్రటేరియట్ న్యాయవాదుల పాదయాత్రను ప్రభుత్వం ఒత్తిడి మేరకు స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. అయ్యసాగర్ వద్ద పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి విడుదల చేశారు.

## గ్రామపంచాయతిలో కొలువుదీరిన

# నూతన పాలకవర్గం

**ప్రమాణస్వీకారం చేసిన నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు**

**మొయినాబాద్ మహా:** గ్రామాలలో నూతన పాలకవర్గలు కొలువుదిరాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ పదవి బాధ్యతలను స్వీకరించారు. సోమవారం ప్రమాణస్వీకార కార్యక్రమానికి సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శిలు ఏర్పాట్లు చేశారు. మొయినాబాద్ మండల పరిధిలోని మొత్తం 19 గ్రామపంచాయతీలు 166 వార్డులు ఉండగా.. అందులో 9 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం కాగా 19 సర్పంచ్, 157 వార్డులకు ఎన్నికలు జరిగాయి. మొత్తంగా 19 మంది సర్పంచ్ లు 166 మంది వార్డు సభ్యులుగా గెలిచారు. అనంతరం ఉపసర్పంచలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ఆయా గ్రామపంచాయతీలలో అధికారులు గ్రామ పెద్దల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమలలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల ప్రమాణ స్వీకారం ప్రశాంతం

**రంగారెడ్డి జిల్లా మహా:** జిల్లాలో గెలుపొందిన సర్పంచుల ప్రమాణ స్వీకారం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచుల ప్రమాణ స్వీకారం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22న నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లాలో సోమవారం రిటర్నింగ్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో మూడు విడతల్లో జరిగిన ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం జిల్లాలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులు తీసుకువచ్చి సదుపాయాలు చేపడతామని అన్నారు.



## సర్పంచ్ గా అవకాశం ఇచ్చారు

# అభివృద్ధి చేసి చూపిస్తా...

**ప్రమాణస్వీకారంలో సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ భావోద్వేగం**

**రాజేంద్రనగర్, మహా ;** గ్రామపంచాయతీలలో కొలువుదీరిన పాలకవర్గం. శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో సోమవారం ప్రత్యేక అధికారి నూతన సర్పంచ్ గా కట్కూరి కోటేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్, గూడెపు కుమార్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహోత్సవానికి తరలివచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు హాజరయ్యారు. సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ అయినా పాలమాకుల గ్రామస్తులు తనకు సర్పంచ్ గా అవకాశం కల్పించారు. అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం...

**సర్పంచ్ సుమలత రాజు యాదవ్**



**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ మండలంలోని పెద్దతుప్ర గ్రామంలో నూతన సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో శంషాబాద్ మండల ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు తధితరులు పాల్గొన్నారు.

# మరోసారి ప్రజాప్రతినిధిగా ప్రమాణ స్వీకారం..



**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ మండలం మదనపల్లి పాత తాండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నీలా మోహన్ నాయక్ ప్రమాణస్వీకార మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధిగా గతంలో వైస్ ఎంపీపీ గా కొనసాగారు.నేడు ప్రజా ప్రతినిధిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరికీ ప్రత్యేక అధికారి రాజేందర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలా మోహన్ నాయ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ఉప సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమైనది, ఎన్నికలు ముగిశాక అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించాలి.మదనపల్లి పాత తండా గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డుల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యుఐడిఎఫ్‌లో నీటి సరఫరా కోసం
# అంచనాలు సిద్ధం చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ మహా;** యు ఐ డి ఎఫ్ (పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి) ద్వారా గ్రేటర్ వరంగల్ లో సమర్ధనీటి సరఫరాకోసం అంచనాలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ పబ్లిక్ హెల్త్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యుఐ డిఎఫ్ లో భాగంగా నీటి సరఫరా కు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు డి పి ఆర్ సిద్ధం చేసే క్రమం లో భాగంగా అంచనాలను రూపొందించాలని అన్నారు. ప్రాజెక్ట్ లో భాగం గా నగరం లో అదనపు పైప్ లైన్ లు, రిజర్వాయర్ ల ఏర్పాటు తో పాటు స్కాడా సిస్టమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. దీనితో పాటు ప్రతి జోన్ లో 24/7 నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టడానికి రూ.550 కోట్ల తో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని ఇందుకోసం ప్రాథమికంగా బల్దియా, పబ్లిక్ హెల్త్ అధికారులతో చర్చించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాస్ రావు, బల్దియా ఈ ఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, పబ్లిక్ హెల్త్ డి ఈ మొజామిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ తాలూకా ఆత్మ కమిటి చైర్మన్ గా గిమ్మ సంతోష్ రావు



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం గిమ్మ గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ఐనేని సంతోష్ రావును ఆత్మ కమిటి చైర్మన్ గా నియమిస్తూ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేసారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను కట్టబెట్టినందుకు సంతోష్ రావు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కి జిల్లాఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ కు అధికారులకు తనకు మద్దతు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తన కిచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమ కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తన శాయ శక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కొలువు దీరిన కన్నాల గ్రామ పంచాయతీ పాలకవర్గం

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయితీ కార్యాలయం లో సర్పంచ్ గా నాతరి మల్లమ్మ తోపాటు ఉప సర్పంచ్ సూరమ్మ వార్డుసభ్యులు సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ నా తరమల్లమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజా సమస్యలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ప్రకటించారు. బెల్లంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,మాజీ జడ్పీటిసి కార్కూరి రాంచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీకన్వీనర్ నాతరి స్వామి, నాయకులు మునిమంద రమేష్, గెల్లి రాజలింగు, నెల్లి రమేష్, బండిరాము విజయవంతం చేశారు.

## సర్పంచ్ ల ప్రమాణ స్వీకారమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి



**పరకాల మహా:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పరకాల మండలం నాగారం పంచాయతీలో పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన పరకాల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామ ప్రజలు మీపై నమ్మకంతో గ్రామాభివృద్ధికి కష్టపడే వారిగ మిమల్ని ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ... మరీ వాళ్ళు ఇచ్చిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి పదంలో తనమన బేధం లేకుండా నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయాలని కోరుతూ మరీ సర్పంచ్,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు నా వైపు నుండి పార్టీ నుండి నాగారం గ్రామానికి ఏ సహాయ సహకారం కావాలన్న నాకు తెలియచేయాలి అని చెప్పారు అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత కేసీఆర్ పదేండ్ల పరిపాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసుకున్నమని గుర్తుచేశారు. కేసిఆర్ మేనిపెస్టోలో చెప్పినవి, చెప్పనవి కూడా చేసి చూపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. రైతులను రోడ్డు మీదకు లాగారు, యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టి కావలికాయల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద, రేవంత్ రెడ్డి పరిపాలన మీద నమ్మకం కోల్పోయారు, మళ్ళీ తెలంగాణ బాపు కేసీఆర్ పరిపాలన కోరుకుంటున్నారన్నారు. ఏదీ ఏమైనా రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే ఇక్కడి నుండి మీ అందరి ఆశీర్వాదంతో గెలిచి మన గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని కోరుతూ... నూతన గ్రామపంచాయతీ పాలక వర్గానికి మరియు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పి.ఎ.సి.ఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య మాట్లాడుతూ గతంలో నేను నా సర్పంచ్ గా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశాను చాలామందికి ఇండ్లు ఇచ్చాను కానీ ప్రజల నుండి ఏమీ ఆశించలేదు అని పేర్కొన్నారు చింతి రెడ్డి సాంబ రెడ్డి మాట్లాడుతూ 14 సంవత్సరాలు తర్వాత కనివిని ఎరగని రీతిలో రికార్డు స్థాయిలో భిఆర్ఎస్ పార్టీకి మెజారిటీ ఇచ్చారు అని తెలిపారు మన పార్టీని కాపాడుకుని రాబోయే ఎన్నికల్లో అధిక మెజారిటీ తో గెలిపించుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అంగన్వాడి టీచర్లు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## సిపిఐ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా దాగం మల్లేష్ ఎన్నిక



**బెల్లంపల్లి, మహా:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గంగారం విజ్ఞాన్ భవన్ లో సోమవారంనాడు బెల్లంపల్లి నియోజకవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామి,రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ హాజరు కాగా పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి సమావేశానికి అధ్యక్షత వహించారు. సిపిఐ పార్టీ కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామిమాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకభూమిక పోషించిన మహాత్మా గాంధీ పేరును దేశ చరిత్ర నుండి తీసివేసే వంచక కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ భుజాన ఎత్తుకున్నదని తెలంగాణ రైతాంగసాయుధపోరాటంలో మరియు దేశ స్వాతంత్ర పోరాటంలో కనుచూపుకైనా కనబడని బిజెపి ఆర్ఎస్ఎస్ ఈరోజు దేశభక్తి కోసం మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. బొల్లం పూర్ణిమ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి కమిటీనియోజకవర్గ సమస్యలపై సంఘటిత అసంఘటిత కార్మికులను ఏకంచేసి నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైన దాగం మల్లేష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి బెల్లంపల్లినియోజకవర్గ కార్యదర్శిగా తనను ఎన్నుకున్నందుకు రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ మరియుపట్టణ, మండల, ప్రజా సంఘాలు, ట్రేడ్ యూనియన్ల నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలుతెలియజేస్తూ నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలపై పోరాటాలు నిర్మిస్తూ పార్టీని పూర్వవైభంలో తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పోటీ లో ఉంటారని పార్టీ కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు,తాండూర్ మండలకార్యదర్శి కొండు బానేష్, వేమనపల్లి మండల కార్యదర్శిఅందె పురుషోత్తం, జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం, డిఆర్ శ్రీధర్, మేకల రాజేశం, బొల్లం తిలక్ అంబేద్కర్, కొంకుల రాజేష్, శాలిగామ సంతోష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడిపోశం, శాంతి గాని మైన్ ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్ సహాయ కార్యదర్శి మంతెన రమేష్, కాసిపేట మైన్ ఫిట్ కార్యదర్శి మినుగు లక్ష్మీనారాయణ, గిరిజన సమాఖ్య హనుమంతు,మండల సహాయ కార్యదర్శులు సర్వేశం ప్రహ్లాద్ పట్టణ మండలాల కార్యవర్గ సభ్యులు,సమితి సభ్యులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాకా వెంకట స్వామి వర్ధంతి



**బెల్లంపల్లి, మహా:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనాయకులు,మాజీ కేంద్రకార్మిక గ్రామీణాభివృద్ధి & జౌళిశాఖ మంత్రివర్యులు, తెలంగాణ ఉద్యమనేత,కార్మిక హక్కులసాధనకై పోరాడిన నాయకులు జి.వెంకట స్వామి 11 వ వర్ధంతిని కాసిపేట గ్రామ పంచాయతీ లో సర్పంచ్ నీలరాంచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎప్పుడు ప్రజల పక్షం వైపు ఉంది పోరాడి వారి హక్కుల కోసం పని చేసిన నాయకుడు కాకా వెంకట స్వామి అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బన్న లక్ష్మన్ దాస్ మాట్లాడుతూ కాకా కాసిపేట అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలకు నిధులు మంజూరు చేశారని,కాసిపేట జిల్లా పరిషత్ పాఠశాల ను ఉన్నత తరగతుల మంజూరు,పదవ తరగతి పరీక్ష కేంద్రం,గ్రామపంచాయతీ భావన,కాలేజి మంజూరు,రోడ్లు, మోట బావుల మంజూరు,చేతి పంపులు,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్, విద్యుత్ స్తంభాలు,వ్యవసాయవిస్తరణకు మోటర్ల మంజూరు చేసిన ఘనత కాకా వెంకట స్వామి దని బన్న ఆశాలు తో ప్రత్యేక అనుబంధంతో అడగగానే అనేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి జేసి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.సర్పంచ్ నీల రాంచందర్ మాట్లాడుతూ ప్రజలకోసం పనిజేసి అందరి గుండెల్లో ఉన్నాడని అన్నారు.కాకా కుటుంబం శాసన సభ్యులు వినోద్ కార్మిక శాఖ మంత్రి వివేక్ పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీ కృష్ణ కాకా అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధిబాటలు వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్,వార్డ్ సభ్యులు,సామల లక్ష్మన్,మేడ సమ్మయ్య,నస్పూరి నర్సింగం,గోదార్ల శంకర్,రాజలింగు,కరీం సుమన్, భూక్య రామ్చందర్,వెంకటేష్,అద్దిసేర్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన నూతన గ్రామపంచాయతీ పాలక వర్గాలు

**ఆదిలాబాద్ మహా:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామ పంచాయితీలలో సోమవారం నూతన పాలక వర్గాలు కొలువు తీరాయి. ఉదయం 11 గంటల నుండి వేడుకగా ప్రారంభం కాగా కొందరు పండితులను సంప్రదించి మంచి టైం చూసుకుని పదవీ బాధ్యతలు చేపట్టారు. మరి కొన్ని చోట్ల సోమవారం అసలే బాగాలేదంటూ తమ ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేసుకున్నారు. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు హాజరయ్యారు. మండలాల అధికారులు ప్రత్యేక గ్రామపరిపాలనాధికారులు ఆయా గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తంగా మూడు విడతల్లో 1514 పంచాయితీలకు ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ జారీ చేయగా ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడి, మంచి ర్యాల జిల్లా దండెపల్లి మండలం గూడెం, నెల్కి వెంకటాపూర్, అందూర్ గూడ, వేమనపల్లి మండలం రాజారం, కుమురంభీం జిల్లా ఆసిఫా బాద్ మండలం రాపెల్లి, చిలాటి గూడ, వాంకిడి మండలం తేజాపూర్ , నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం పెర్కపల్లి పంచాయతీ లు మొత్తం తొమ్మిదింటికి ఎన్నికలు జరగలేదు. ఎన్నికలు జరిగిన ఆదిలాబాద్ జిల్లాలో 472 గ్రామపంచాయితీలు,కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా 332, నిర్మల్ జిల్లా 399, మంచిర్యాల జిల్లాలో 302 గ్రామ పంచాయితీలు మొత్తం 1505 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన నేటితో ముగిసి నూతన పాలక వర్గాలు కొలువు తీరడంతో ఆయా గ్రామపంచాయతీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలక వర్గాలు ఇక గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని ఆకాంక్షిస్తున్నారు.

# క్రిస్మస్ ఘనంగా నిర్వహించుకోవాలి

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు**



**వరంగల్ మహా;** ప్రపంచం మొత్తం జరుపుకునే క్రిస్మస్ వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించు కోవాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. సోమవారం వరంగల్ ఓ సిటీలోని గల క్యాంపు కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని క్రైస్తవ సంఘాలు పాస్టర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గారు మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు వైభవంగా జరుపుకోవాలని క్రీస్తు జననం శాంతికి నిదర్శనమని ఈ సందర్భంగా తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ల అందరికీ తమ సొంత ఖర్చులతో వారి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. క్రైస్తవ సంక్షేమం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.

## దేవపూర్ సిమెంట్ కార్మికులకు
# ఒకరోజు వేతనం చెల్లించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు బీ.ఎస్.పీ. వినతి**



**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా లో రెండో విడత జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో ఓటు వేసిన దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒకరోజు వేతనం చెల్లించాలని కోరుతూ సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు బీ.ఎస్.పీ వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 14 డిసెంబర్ నాడు తెలంగాణ రాష్ట్రంలో రెండవ దఫా జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో దేవపూర్ సిమెంట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయపై మంచిర్యాల జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దేవపూర్ సిమెంట్ కార్మికులకు ఒకరోజు వేతనాన్ని అదనంగా చెల్లించకపోతే కార్మికులతో కలిసి బహుజన సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, పెరుగు రవీందర్ లు ఉన్నారు.

## ఇందారం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదం ముగ్గురు కూలీలు మృతి

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా చెన్నూరు రోడ్డు ఇందారం క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదం జరిగి ముగ్గురు కూలీలు మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్ర నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ కు నాట్లు వేసే పని కొరకు ఆదివారం రాత్రి ఒంటిగంట సమయంలో మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా పెంబుర్ని తాలూకా నుండి 23 మంది కూలీలు బొలెరో వాహనంలో బయలుదేరి వస్తున్నట్లు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున మూడు గంటలకు కాలకృత్యాలను తీర్చుకునేందుకు తమ బొలెరో వాహనాన్ని రోడ్డు పక్కకు ఆపినట్లు కూలీలు తెలిపారు. అయితే ఆగి ఉన్న తమ వాహనాన్ని వెనుక వైపు నుండి లారీ ఢీ కొండినట్లు వారు చెప్పారు. ఈ ప్రమాదంలో మండారే నీలాబాయి ( 65) సోయం విమలాబాయి (57) మీనా అనిల్ లాటెల్ వార్ (45) మృతి చెందగా మరో 14 మందికి గాయాలు అయినట్లు వెల్లడించారు. కాగా ప్రమాద విషయం గురించి తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పొట్టకూటి కొరకు ఉన్న ఊరును వదిలి భార్యా పిల్లలను పోషించుకోవడం కొరకు వస్తున్న కూలీలను సైతం మృత్యువు కబళించడం పట్ల జిల్లా వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం పట్టించి
# చంద్రబాబును విమర్శిస్తే పుట్టగతులు ఉండవు

**కందుకూరి నరేష్, టీడీపీ పరకాల నియోజకవర్గం బాద్యులు**



**పరకాల, మహా:** రాష్ట్రం విడిపోయిన తర్వాత 10 సంవత్సరాలు తెలంగాణకు సీఎం గా పని చేశావు. తెలంగాణ ప్రజలకు ఏం చేశావు నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయి కేసీఆర్ . నీవు రాజ్యమేలిన 10 ఏళ్లలో తెలంగాణకు ఏం న్యాయం చేసావు కేసీఆర్, తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసి నీ కుటుంబానికి తెలంగాణ రాష్ట్రాన్ని దోచి పెట్టావు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేసి ప్రజలను ముంచినవు ఫామ్ హౌస్ లో పడుకుని వస్తూ వస్తూ తోలు తీస్తా అంటే తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరు కేసీఆర్. ఇంకా నీవు ఉద్యమం ముసుగులో ఉన్నావు అని కలలు కంటున్నావు కెసిఆర్ నీవు ఉద్యమ నాయకుడు కావు. తెలంగాణను దోచి నీ కుటుంబానికి దోచి పెట్టావు. నీ కుట్రలు కుతంత్రాలు గజకర్ణ గోకర్ణ మంత్రంతో కాలం గడపా లని చూసావు, ప్రస్తుత పరిస్థితిలో నీ కుటుంబానికి దోచిపెట్టిందంత ప్రజలు గమనించారు కెసిఆర్ నువ్వు దోచిందంతా ప్రజలు కక్కించే ప్రయత్నంలో ఉన్నారు. కెసిఆర్ నిన్ను నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు ఎవరూ లేరు. నువ్వు ఫామ్ హౌస్ విడిచిపెట్టి మళ్ళీ బయటికి ఎందుకు వచ్చావు ఏమో చేస్తా అని వస్తే ప్రజలు నీకు అన్నీ చేస్తారు. ఆంధ్రప్రదేశ్ జలదోపిడికి వివాదం చేసిందని కేసీఆర్ దోపిడీ ముసుగు తీసి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. 10 ఏళ్లలో రెండు లక్షల కోట్ల సాగునీటి రంగంపై ఖర్చు చేశామన్నారు. కానీ కృష్ణా నదిపై ఉన్న బీమా నెట్టెంపాడు, కోయిలసాగర్ కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి డిండి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులో ఒక ప్రాజెక్టు అయిన పూర్తి చేసావా కేసీఆర్ అని అడుగుతున్నా., జలవివాదాల గురించి అసెంబ్లీలో చర్చిద్దాం అంటే పిరికిపందల ఎందుకు పారిపోతున్నావు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమం నడిపిన వాడికి పిరికిపందల పారి పోవడం ఎందుకు. కెసిఆర్ నువ్వు పారిపోతే పిరికిపంద అంటున్నారు తెలంగాణ ప్రజలు. కెసిఆర్ నువ్వు చంద్రబాబు నాయుడు శిష్యుడివి నీ కుట్రలు కుతంత్రాలు పిచ్చితనం తెలిసి కూడా మంత్రి పదవి చంద్రబాబు నాయుడు ఇచ్చారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గోదావరి నీటికి వాడుకోవాలని కృష్ణా నీటిని గోదావరిలో అనుసంధానం చేసి నందుకు అప్పుడు సిబిఎన్ ను కేసీఆర్ ఎందుకు మెచ్చుకున్నారు ప్రజలకు చెప్పాలి. కెసిఆర్ చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడితే నువ్వు హీరో అయిదామనుకుంటున్నావా, కెసిఆర్ నువ్వు తెలంగాణలో జీరో అయిపోయినావు. నువ్వు ఏం చేస్తావని ప్రజల్లోకి వస్తున్నావు. అన్ని ఎన్నికలలో ఓడిపోయిన నీకు సిగ్గు రావడం లేదు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పుడు చంద్రబాబు నాయుడు హీరో. త్వరలో రానున్న ఎన్నికలలో కూటమి కలిసి నిన్ను జీరో చేసి అదో పాతలోకానికి నీ పార్టీని తొక్కే ప్రయత్నం చేస్తున్నాం. చంద్రబాబు నాయుడు పేరును తీస్తే నీ తోలుస్తాం.కుట్రలు కుతంతాలతో బతికే మీ గురించి తెలంగాణ ప్రజలందరికీ తెలుసు మళ్లీ చంద్రబాబు గురించి ఎందుకు మాట్లాడతావు కేసీఆర్. చంద్రబాబు గురించి నువ్వు ఎంత మాట్లాడితే అంత నువ్వు నీ పార్టీ దిగజారి పోతుంది. ప్రతి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తోనే నీ పార్టీ సంక నాకి పోయింది.

తెలుగుదేశం పార్టీ సైనికులు ఎలా పనిచేస్తారు నీకు తెలుసు కేసీఆర్. వాళ్ళని చూసే నీకు వెన్నులో వణుకు పుడుతుంది. తెలంగాణలో నీ పార్టీకి పుట్టగతులు లేవు నీ కొడుకు గురించి ఎందుకు తాపత్రయం కేసీఆర్. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిసి నువ్వు కుటుంబ పాలన సాగించావు. తెలంగాణను కుటుంబానికి దోచి పెట్టావు. తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన నీకు సిగ్గు రావడం లేదు. మళ్లీ ప్రజల్లోకి వచ్చి నేనేదో ఉద్ధరిస్తా అంటే తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరు. చేసింది చాలు కెసిఆర్ తెలంగాణ ప్రజలు నీ పార్టీపై ఉమ్మేసే అంతవరకు నువ్వు దిగజారకూడదని నేను నీకు సూచిస్తున్న. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురించి పదేపదే మాట్లాడితే నీ పార్టీ తెలంగాణలో లేకుండా పోతుందని ఇప్పటికే తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ లేదని, టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ కాదని అది దోపిడీ పార్టీ అని ప్రజలకు తెలిసిందని కేసీఆర్ గుర్తుంచుకోవాలి. ప్రపంచ మేధావి చంద్రబాబు గురించి నువ్వు మాట్లాడడం నీ పిచ్చితనం, కాకపోతే కెసిఆర్ తెలంగాణలో మళ్లీ సాధిస్తాం అనేది నీ పిచ్చి కోరిక. తెలంగాణలో తెలుగు దేశం పార్టీ ఉన్నంతవరకు నిన్ను మళ్ళీ అధికారంలోకి రానీయం గుర్తుపెట్టుకోవాలి కేసీఆర్. తెలుగుదేశం పార్టీని నువ్వు తక్కువ అంచన వేసి మాట్లాడుతున్నావు. చంద్రబాబు నాయుడు ఒక్క తొక్కు తొక్కుతే నువ్వు ఎక్కడ పోతావు కేసీఆర్. అది తెలిసి కూడా నువ్వు చంద్రబాబు మీద మాట్లాడడం నీ వెర్రితనం అని ప్రజలు గమనిస్తున్నారు అని తెలిపారు

# కొలిక్కి రాణి లక్ష్మి భవాని ఫంక్షన్ హాల్ కూల్చివేత కేసు...!?

- ఒకవైపు విచారణ...మరోవైపు ఊరి దొర గడిలో పంచాయతీలు
- హైదరాబాదు నుండి చక్రం తిప్పుతున్న చిన్నదొర రందీప్ రావు





**మంచిర్యాల, మహా :** గత 20 రోజుల క్రితం ఈ భూమి తన పూర్వీకులకు చెందినదనే నెపంతో ఊరు మందమర్రి భూస్వామి దాదాపు 100మంది కిరాయి దుండగులు, మంది మార్బాటంతో మందమర్రి మండల కేంద్రంలో లక్ష్మీ భవాని ఫంక్షన్ హాల్ కూల్చివేతకు బరితెగించిన విషయం తెలిసిందే. ఎన్నడూ లేని విధంగా మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి, నస్పూరు, శ్రీరాంపూర్, గద్దెరగడి, మందమర్రి ఎస్సీ, ఎస్టీ కాలనీ కాలనీకి చెందిన వారుగా భావిస్తున్న వారు ఒక్కసారిగా గార్డెన్ పరిసర ప్రాంతాలలోకి వెళ్లి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా హల్చల్ చేసిన విషయం తెలిసిందే. ఎప్పుడు పట్టణంలో కనివిని ఎరుగని రీతితో జరిగిన ఫంక్షన్ హాల్ కూల్చివేత కేసు యత్నం విచారణ ఆలస్యం అవుతుండడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 100 మంది కిరాయి దుండగులు, 3 జేసీబీలు మంది మార్బటంతో ఈ నెల 2 నాడు లక్ష్మీ భవాని ఫంక్షన్ హాల్ ను కూల్చి వేసేందుకు ఊరి మందమర్రి దొర పుస్కూరి పవన్ రావు, ప్రవీణ లు ఘటనా స్థలికి వచ్చిన పోస్టులు పలు సోషల్ మీడియా లలో చెక్కర్లు కొట్టాయి. ఈ సమాచారాన్ని అందుకున్న మందమర్రి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కూల్చివేతలో భాగస్వాములన అనుమానితులను పోలీస్ స్టేషన్ కు తరలించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అడ్డుకున్నారు. లక్ష్మీ భవాని ఫంక్షన్ హాల్ యజమాని బైరినేని లక్ష్మి కులం (నాయక్ పోడు) ఫిర్యాదును అందుకున్న పోలీసులు పుస్కూరి పవన్ రావు, ప్రవీణ, సోను ఇతరుల బృందంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా వేణువెంటనే నమోదు చేసి 3 జేసీబీ లను సైతం స్టేషన్ కు తరలించారు. ఇక్కడ దాకా కేసు వడివడిగా పరుగులు పెట్టినప్పటికీ ప్రస్తుతం ఆ కేసు విచారణ ఇంకా పూర్తి కాకపోవడంపై ప్రజల నుండి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత సంవత్సరం క్రితం ఇదే దొర కే.కే 2 గని దగ్గర స్మశాన వాటిక భూమి తన వారసులదంటు అప్పుడు కూడా జేసీబీ, మరో వాహనం సహాయంతో ఆ భూమిని చదును చేపించిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రాంతంలో ప్రజలు వారి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను అక్కడ సమాధులు చేసిన వారు ఒక్కసారిగా కోపోద్రిక్తులై ఆందోళనలు నిర్వహించారు. అనంతరం మంచిర్యాల జిల్లా కలెక్టర్, మందమర్రి తాసిల్దార్, ఇతర ప్రభుత్వ అధికారులకు, చెన్నూరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు ఫిర్యాదులు చేశారు. దానితో ఈ ఊరు మందమర్రి దొర పుస్కూరి పవన్ రావు పై కేసు నమోదు అయింది. అయితే అప్పుడు కూడా పోలీసులు ఇదే వైఖరి అవలంబించడంతో ఆ కేసును కాస్త కొట్టివేయాబడింది. ప్రస్తుతం కేసులో కూడా అదే తతంగు నడుస్తుందనే వదనలు సర్వత్రా పట్టణంలో హల్చల్ చేస్తున్నాయి.

**ఒక వైపు విచారణ... మరోవైపు ఊరి దొర గడిలో పంచాయతీలు**

అయితే డిసెంబర్ 2 నాడు బైరినేని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఊరి మందమర్రి దొర, తన సోదరి మరో వ్యక్తి ఇతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు అండర్ సెక్షన్ 329(3), 324(5), 351(2) ఇతరాత్రలు నమోదులు చేశారు. సరే కానీ విచారణ పేరిట ఈ కేసును ఒకవైపు వాయిదాలో ఉండగా మరోవైపు ఊరి దొర గడిలో పంచాయితీలు ఇదే భూ వ్యవహారం పై కొనసాగడం ప్రస్తుతం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ఈ చర్చలలో తమది కానీ భూమిని ఇరు వర్గాల పెద్ద మనుషులు పరువురికి ఫలహారంగా మార్చారనే వాదనలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**హైదరాబాదు నుండి చక్రం తిప్పుతున్న చిన్నదొర**

గత కొంతకాలంగా తన వారసులు నిరుపేదలకు అమ్మిన భూములను, ప్రభుత్వం భూ బదిలాయింపు చట్టం ద్వారా ఊరి మందమర్రి దొరల నుండి అప్పటి ప్రభుత్వం సేకరించిన విషయం విధితమే. అయితే భూములను మళ్లీ తిరిగి కైవసం చేసుకునేందుకు తన మేధాశక్తితో హైదరాబాదు నుండి చక్రం తిప్పుతున్న చిన్నదొర రందీప్ రావు తన అనుచరులపై కేసులు నమోదు కాకుండా తన పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వాధికారులకు పోలీసు ఉన్నతాధికారులు, మంత్రుల నుండి ఫోన్ లు చేపిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మనకెందుకులే అని సదరు సంబంధిత అధికారులు కేసులను నాన్చుడు ధోరణికి వదిలి వేస్తున్నట్లు సమాచారం. ఈ కేసు ఎలా మలుపు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.

# దురంధర్ క్రేజ్..

ఈ ఏడాది కాంతారా చాప్టర్1 రిషబ్ శెట్టిదే హవా అనుకున్నాం. ఆ మూవీనే 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రికార్డ్ చెదరదని ఫిక్సయిపోయాం. అంతేకాకుండా విక్కీ కౌశల్ ఛావాను కొట్టే చిత్రం ఈ ఏడాది బాలీవుడ్ రావడం కష్టమే అనుకున్నాం. మరికొద్ది రోజుల్లోనే ఈ సంవత్సరం ముగియనుండగా.. ఆ రెండు రికార్డ్స్ చెక్కు చెదరవని ఈ సినిమాలు తీసినవాళ్లు సైతం అనుకునే ఉంటారు. కానీ పెద్దగా అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్‌ను ఓ రేంజ్‌లో షేక్ చేస్తోంది ఆ సినిమా. డిసెంబర్ 5 తేదీకున్న మహిమో.. ఏమో గానీ ఈ ఏడాది బాక్సాఫీస్ లెక్కలను మాత్రం తారుమారు చేస్తూ దూసుకెళ్తోంది. ఇంతకీ ఆ సినిమాకు ఎందుకింత సక్సెస్ అయింది.. అదే ఈ సినిమాకు ప్లస్‌గా మారిందా? అనేది తెలుసుకుందాం.



ఈ రోజుల్లో సినిమాలకు భారీ కలెక్షన్స్ రావడమంటే మామూలు విషయం కాదు. ఓటీటీలు వచ్చాక చాలామంది థియేటర్లకు వెళ్లడం తగ్గించేశారు. పెద్ద పెద్ద స్టార్స్ ఉంటే తప్ప థియేటర్స్ వైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక చిన్న సినిమాలైతే అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నాయి. ఇలాంటి టైమ్‌లో ఎలాంటి బజ్ లేకుండా వచ్చిన దురంధర్ మాత్రం బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తోంది. డిసెంబర్ 5న రిలీజైన ఈ చిత్రం 17 రోజుల్లోనే రూ.845 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్ల లిస్ట్‌లో రెండో స్థానంలో ఉన్న ఛావాను అధిగమించింది. ఇక మరో ఏడు కోట్లు వస్తే చాలు కాంతార చాప్టర్1 రికార్డ్ బ్రేక్ చేయనుంది. సైలెంట్‌గా వచ్చిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఇంతలా దూసుకెళ్లడానికి కారణాలేంటి? గతంలో ఇలాంటి జోనర్‌లో చాలా సినిమాలు వచ్చినా దురంధర్ క్రేజ్ అందుకోలేకపోయాయి. కేవలం హిందీలో విడుదలై ప్రభంజనం సృష్టించడానికి అదొక్కటే ప్రధాన కారణమా? అనేది తెలుసుకుందాం.

సాధారణంగా స్పై, గూఢచారి సినిమాలు యుద్ధాల నేపథ్యంలో తెరకెక్కిస్తుంటారు. వీటిలో కొన్ని ఫిక్షనల్.. అలాగే మరికొన్ని రియల్ వార్స్ కూడా ఉంటాయి. అలా వచ్చిన దురంధర్ డైరెక్టర్ కూడా పాకిస్తాన్ నేపథ్యంగా కథను ఎంచుకున్నారు. అక్కడ ఓ ప్రాంతంలోని ఉగ్రవాద నెట్‌వర్క్ ఆధారంగా దురంధర్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు ఆదిత్య ధార్. ఈ మూవీలో భారతీయ ఏజెంట్ అయిన హంజా పాత్రలో రణ్‌వీర్ సింగ్ నటించారు. పాకిస్తాన్ టార్గెట్‌గా ఈ మూవీని తెరకెక్కించడం దురంధర్‌కు బాగా కలిసొచ్చినట్లు తెలుస్తోంది.

### హృతిక్ రోషన్ విమర్శలు..

బాలీవుడ్ స్టార్ హీరో అయిన హృతిక్ రోషన్ ఈ సినిమాను పొగుడుతూనే విమర్శించారు. అంతా బాగుంది కానీ.. రాజకీయపరమైన అంశాలను చూపించడం తనకు నచ్చలేదంటూ మాట్లాడారు. ఆ తర్వాత చాలామంది ఈ మూవీని ప్రాపగండ సినిమా అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు. ప్రముఖ యూట్యూబర్ ధ్రువ్ రాఠీ ఏకంగా బీజేపీ ప్రాపగండ మూవీ అంటూ ఆరోపించారు. ఇదే దురంధర్‌కు మరింత ప్లస్‌గా మారింది. సాధారణంగా పాజిటివ్ కంటే నెగెటివ్‌కే ఎక్కువ పవర్ ఉంటుందని దురంధర్‌తో నిజమైంది. ప్రాపగండ ట్యాగ్ ముద్ర వేయడం కూడా దురంధర్‌కు కలెక్షన్స్ పెరిగేందుకు మరింత ఉపయోగిపడిందనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగా.. ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ స్పై థ్రిల్లర్‌లో అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్ మాధవన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ పార్ట్ 2 మార్చి 2026లో విడుదల కానుంది.



## ఇంటి పేరునే రౌడీగా మార్చుకున్నోడు ఒక్కడే..

### ఫుల్ మాస్ గ్లింప్స్ చూశారా?

కింగ్‌డమ్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తోన్న ఫుల్ యాక్షన్ మూవీ రౌడీ జనార్ధన. ఈ సినిమాకు రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని వరాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్నారు. ఇందులో కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. రౌడీ జనార్ధన గ్లింప్స్ చూస్తే ఈ చిత్రంలో ఫుల్ వయొలెన్స్ ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ గ్లింప్స్‌లో ఫైట్ సీన్స్ విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. 'ఈ కళింగపట్నంలో ఇంటిపేరునే రౌడీగా మార్చుకున్నోడు ఒక్కడే ఉన్నాడు.. రౌడీ జానార్ధన' అనే డైలాగ్ అభిమానులను అలరిస్తోంది. కాగా.. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి క్రిస్టో జేవియర్ సంగీతమందిస్తున్నారు. కాగా.. ఈ సినిమాలో కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతి విలన్‌గా కనిపించనున్నారని టాక్.



## సరికొత్త నాడియా

'కేజీఎఫ్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమా తర్వాత యశ్ హీరోగా నటిస్తున్న ద్విభాషా (ఇంగ్లిష్, కన్నడ) చిత్రం 'టాక్సిక్'. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్స్ అప్స్' అనేది ట్యాగ్‌లైన్స్. యశ్‌తో కలిసి ఈ సినిమా కథ రాసి, దర్శకత్వం వహిస్తున్నారు గీతూ మోహన్స్ దాస్. ఈ చిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఆమె నాడియాపాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించి, ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. "కొన్నిపాత్రల్లో నటించినప్పుడు అవి సినిమాకే పరిమితం కావు.. సరికొ త గుర్తింపును తీసుకొస్తాయి. నాడియాపాత్రలో కియారా అద్వానీ సరికొత్తగా ట్రాన్స్ సఫార్మ్ అయ్యారు. ఆమె నటన చూసి చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. ఈ సినిమా కోసం ఆమె సపోర్ట్ చేస్తున్న తీరుకి ధన్యవాదాలు'' అని పేర్కొన్నారు గీతూ మోహన్స్ దాస్. వెంకట్ కె.నారాయణ, యశ్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న రిలీజ్ కానుంది. ఇంగ్లిష్, కన్నడ, హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా మరికొన్ని భాషల్లో ఈ సినిమాని విడుదల చేయనున్నారు.



## ఏజ్ గ్యాప్‌పై స్పందించిన నా సామిరంగ హీరోయిన్

కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్.. అమిగోస్ మూవీతో తెలుగుతెరకు పరిచయమైంది. ఆ వెంటనే నా సామిరంగ మూవీలో నాగార్జునతో జతకట్టింది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర మూవీలో యాక్ట్ చేస్తోంది. అలాగే హీరో రవితేజ సరసన భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో నటించింది. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌లో భాగంగా చిట్‌చాట్ నిర్వహించింది.

### సీనియర్ హీరోలతో జోడీ..

ఈ కార్యక్రమంలో ఆషికాకు ఓ ప్రశ్న ఎదురైంది. తెలుగులో చిరంజీవి, నాగార్జున, రవితేజ వంటి సీనియర్ హీరోలతో జతకడుతున్నారు.. మీ వయసుకు తగ్గ పాత్రలు రావట్లేదని ఫీలవుతున్నారా? అని ఓ విలేఖరి అడిగాడు. అందుకు ఆషిక మాట్లాడుతూ.. ఒక నటిగా ఎన్ని విభిన్న పాత్రల్లో నటించాలనేదానిపైనే ఫోకస్ పెడతాను. భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీలో ఈ జనరేషన్‌కు తగ్గట్లుగా యంగ్, మోడ్రన్ అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. నా సామిరంగా మూవీలో పరిణతి ఉన్న పాత్రలో నటించాను. భిన్న పాత్రలు చేయాలనే ఆ సినిమా ఒప్పుకున్నాను. సీనియర్ హీరోలతో నటించినప్పుడు నాకు ఎక్స్‌పీరియన్స్ దొరుకుతుంది. పాత్ర నచ్చినప్పుడు ఏజ్ గ్యాప్ గురించి పట్టించుకోను. సీనియర్ హీరో, యంగ్ హీరో అన్న విషయాలను నేను లెక్క చేయను. కథలో నా పాత్ర ఎంత బలంగా ఉందనేది మాత్రమే ఆలోచిస్తాను అని ఆషిక చెప్పుకొచ్చింది.

## అవతార్3కి దక్కని ఆదరణ..

జేమ్స్ కామెరూన్ అవతార్‌కు సినిమాలకు ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన క్రేజ్ ఉంది. 2009లో వచ్చిన మొదటి పార్ట్ ప్రపంచంలోనే అత్యధిక వసూళ్లని రాబట్టిన చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత అవతార్2 కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. చివరికీ 2022లో అవతార్ ది వే ఆఫ్ వాటర్ పేరుతో రిలీజై ఆడియన్స్‌ను అలరించింది. ఈ రెండు చిత్రాలకు ఆదరణ దక్కడంతో జేమ్స్ కామెరూన్ మరో అడుగు ముందుకేసి అవతార్3ని(అవతార్ ఫైర్ అండ్ యాష్ ) ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ నెల 19న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా మిక్స్‌డ్ రివ్యూస్ సొంతం చేసుకుంది. అయితే మరికొందరు మాత్రం అవతార్3 అస్సలు బాగోలేదంటూ సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేశారు. పార్ట్3 రొటీన్‌గా అనిపించిందని.. కొత్తదనం ఏం కనిపించలేదని పోస్టులు పెట్టారు. ఈ మూవీలో కొత్తగా రెండు రకాల జీవాలను పరిచయం చేసినప్పటికీ జేమ్స్‌కు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. కొత్త ట్రైబ్‌ను తీసుకొచ్చినా.. విజువల్స్ అదిరిపోయే





రేంజ్‌లో ఉన్నా.. కథ మొత్తం తిరిగి జాక్, కల్నల్ మధ్యే వార్ సాగడం ఆడియన్స్‌కు బోరు కొట్టించింది. సినిమాలో మెయిన్ విలన్ అంటూ వరాంగ్ గురించి ఆసక్తిగా అనిపించినా మెప్పించలేకపోయింది. దీంతో అవతార్ ఫ్యాన్స్‌ను మరోసారి మెప్పించడంలో చేసిన ప్రయోగం బెడిసికొట్టింది. అవతార్ పార్ట్ 2 అండ్ పార్ట్ 3 తేడా కేవలం అదొక్కటే కావడం ఈ సినిమాకు పెద్ద మైనస్. ఇందులో వరాంగ్ ట్రైబ్ ఒక్కటి అదనంగా చేర్చాడు జేమ్స్ కెమెరూన్. అంతా పాత కథే కావడంతో జేమ్స్ ప్రయోగం అట్టర్ ఫ్లాప్ అయింది. అంతేకాకుండా నిడివి కూడా మూడు గంటలకు ( 3 గంటల 17 నిమిషాలు) పైగా ఉండడం.. రొటీన్ కథ కావడం ఆడియన్స్‌కు చిరాకు తెప్పించింది. సినిమా రిలీజ్‌కు ముందు రాజమౌళి మహేశ్ బాబు సెట్స్‌కు రావాలని ఉందని చెప్పడం జేమ్స్ కామెరూన్ సినిమాపై కాస్తా బజ్ క్రియేట్ అయినా.. ఆ ప్రచారం కూడా పెద్దగా కలిసి రాలేదు. ఇక్కడ జేమ్స్ కామెరూన్ కేవలం విజువల్స్ ఎఫెక్ట్స్‌పైనే ఆధారపడడం అవతార్3ని దెబ్బతీసినట్లు తెలుస్తోంది. కథలో కొత్తదనం కూడా లేకపోవడం మరింత మైనస్‌గా మారింది. పార్ట్1, పార్ట్2 హిట్ అయ్యాయన్న ధీమాతో వచ్చిన జేమ్స్ కామెరూన్‌కు ఆడియన్స్ నాడీని పట్టుకోవడంలో ఫెయిల్ అయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, HYDERABAD. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com